Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

| గురువారం, ఏప్రిల్ 10, 2025 | సంపుటి - 20 | సంచిక 188 | వెల - 4రూ | పేజీలు - 12 |
|---|---|---|---|---|

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ



**వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు**

**తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం**

**ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా**

**బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ**

ముంబై : విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. 2లో

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

**కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం**

**వారి వాటా వారికి దక్కడంలో అవకాశం**

**రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్**

**అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్**




అహ్మదాబాద్ : కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని 2లో



## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

**ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి**

**ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి**

**బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష**

**అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే**

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ- (ఏఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మిగతా 2లో

# మోడీతో దేశానికి తీవ్ర నష్టం

**ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం**

**రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం**

**తెలంగాణ విముక్తికి పటేల్ కారణం**

**తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు**

**అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు**

**ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.**



అహ్మదాబాద్ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. 2లో

## భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

**ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం**

**మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ : భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని 2లో

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు

**ఒక్క హామీ లమలు చేయలేక చతికిల పడ్డారు**

**కెసిఆర్‌ది సాగుభాష ..రేవంత్‌ది చావు భాష**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

సంగారెడ్డి : హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో, నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. 2లో




**కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు.**

## మూడ్రోజుల పాటు ఈదురుగాలులతో వర్షాలు

**వాతావరణ విభాగం ప్రకటన**



హైదరాబాద్ : భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు- సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు- ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే మిగతా 2లో



## విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

**ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు**


న్యూఢిల్లీ : విభజన సమస్యలకు మెల్లగా పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఏపిలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆయా సమస్యలపై కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనేక అంశాలపై చర్చలు సాగుతున్నాయి.

## ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

**పన్నుల వసూళ్లు పెరిగేలా చూడండి**

**ఎఐ సాయంతో ఎగవేతదాదరులను గుర్తించండి**

**అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**



అమరావతి : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్ల పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను 2లో

## వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

**కాంగ్రెస్ నిర్వాకంపై మండిపడ్డ కెటిఆర్**



హైదరాబాద్ : జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. 2లో

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించనున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్‌ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

# ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు. భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు. ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# మోడీతో దేశానికి తీవ్ర నష్టం


రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరిపాలనను గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

# విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

ఈ క్రమంలో ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు-ఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు- విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది. ఆ సమీక్ష సమావేశంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్డు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని.. రెండేళ్లలో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖను ఆదేశించింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని.. దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గతంలో ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచించింది.

# మూడ్రోజుల పాటు ఈదురుగాలులతో వర్షాలు

ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.



# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థాద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ పక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా పక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు- వసూలయ్యాయని అధికారులు తెలిపారు...

# బిసి గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ శిక్షణ

## సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు వెల్లడి

హైదరాబాద్ : విద్యార్థుల్లో చదువుతో పాటు వారి ఆసక్తిని గమనించి అనుగుణంగా అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇందులో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ క్రీడ ద్వారా శాస్త్రీయ శిక్షణతో పాటు నీటిలో నైపుణ్యం, సహనం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు అర్హత సాధిస్తారు. బేసిక్ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు- వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీ-ల్లో పాల్గొన్నే నైపుణ్యం వస్తుంది. 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 14 ఏండ్ల లోపు వయసు గల విద్యార్థులలో ఆసక్తి గలవారిని ఈ శిక్షణకు ఎంపిక చేశామని, బాలురు 32, బాలికలు 19మంది శిక్షణకు హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 11 తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, బేసిక్ శిక్షణ పూర్తి చేసిన వారిలో బెస్ట్ అనిపించిన వారికి నెక్స్ట్ లెవల్ ట్రైనింగ్ ఉంటుదని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన వివరించారు.

# భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు.జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు

ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు- పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు- సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ చెట్లు- పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మీ చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

# వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.



# రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ పాలన

### కాళేశ్వరం వృధా ప్రాజెక్ట్ అంటూ దుష్ప్రచారం

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో నష్టపోతున్న రైతులు

### మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శలు



నిజామాబాద్ : రైతు సంక్షేమం కోసం కేసీఆర్ అధికారంలో ఉండగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని నిజామాబాద్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘతన కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. అయితే ఇవేవీ పట్టించుకోకుండా కాంగ్రెస్ ముందుకు సాగడంతో దౌర్భాగ్యం నెలకొందని అన్నారు. బుధవారం నాడిక్కడ మాట్లాడుతూ..రైతులను ఆదుకునేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు. ధాన్యం పండించిన రైతులను ఆదుకోని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమకార్యక్రమాల వల్ల ధాన్యం దిగుబడులు పెరిగాయన్నారు. కానీ ఇప్పుడు పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాళేశ్వరంను వృథా ప్రాజెక్టుగా చూపి పబ్బం గడుపుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రెలు పంపిణీ చేశారన్నారు. చేపల పెంపకంతో మత్స్యకారులను ఆదుకున్నామని అన్నారు. ఇలా కులవృత్తులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్‌దని అన్నారు.అన్ని వర్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు చేసి అమలు చేశారని వివరించారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడి నుంచి వివిధ ప్రాంతాల రైతులకు సాగునీరు అందించారని అన్నారు. ఇలా చేయడం వల్లనే ధాన్యం దిగుబులు పెరిగాయన్నారు. బిఆర్ఎస్ ఆందోళనలతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాక తప్పదని అన్నారు. ఇప్పటికే తమ ఆందోళనతలో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టులను నిర్మించడంతో ధాన్యం దిగుబడులు పెరిగాయని అన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతీ వరి గింజను తక్షణం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి ప్రజలు,రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నెముక లాంటి రైతులకు కష్టాలు తప్పటం లేదు. ఏ పంట వేసినా పెద్దగా రాబడి ఉండటం లేదు. నష్టాలు తప్ప లాభాలు రావటం లేదు. ఏదో ఒక కారణంతో అన్నదాతలకు కన్నీళ్లు మిగులుతున్నాయి. ఇలాంటి సమయంలో రైతులను ఆదుకోవడానికి ముందుకు వచ్చి పలు పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. వారికి ఆర్థిక భరోసా కల్పించానని అన్నారు. రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేసామన్నారు. పంట నష్టం వచ్చినపుడు కూడా ముందుండి మరీ సాయం చేసిన ఘనత కెసిఆర్‌దే అని వేముల అన్నారు.

## మాజీ గవర్నర్ తమిళసైకి పితృ వియోగం

### సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి,తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం

### ఎస్‌సీ, ఎస్‌టీ వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

### క్రమం తప్పకుండా డివిజన్ స్థాయి సమావేశాలు

### డీవీఎంసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ : ఎస్‌సీ, ఎస్‌టీ అట్రాసిటీ- కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా, కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల రక్షణతో పాటు- ఎస్‌సీ, ఎస్‌టీ-లపై వేధింపుల నిరోధక చట్టం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ- (డీవీఎంసీ) సమావేశం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. అట్రాసిటీ కేసుల విచారణలో పురోగతి, బాధితులకు పరిహారం, క్షేత్రస్థాయిలో పౌర హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని.. చట్టం పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరిహారం అందించేందుకు, కేసుల సత్వర విచారణలో ఎలాంటి అవరోధాలు ఎదురుకాకుండా చూడాలని, కులధ్రువీకరణ, మెడికల్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. 2022, ఏప్రిల్ 4 నుంచి ఇప్పటి వరకు చూస్తే తిరువూరు డివిజన్‌లో పది కేసుల్లో బాధితులకు రూ. 10,75,000, విజయవాడ డివిజన్‌లో 150 కేసుల్లో బాధితులకు రూ. 1,78,21,250, నందిగామ డివిజన్‌లో 56 కేసుల్లో బాధితులకు రూ. 65 లక్షలు మేర మొత్తం 216 కేసుల్లో దాదాపు రూ. 2.54 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఎస్‌సీ, ఎస్‌టీ- అట్రాసిటీ- నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ- సమావేశాలు కూడా క్రమంతప్పకుండా జరిగేలా ఆర్‌డీవోలు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ 2023, డిసెంబర్ 21 నుంచి 2024, డిసెంబర్ 31 వరకు పశ్చిమ, దక్షిణ, ఉత్తర, మధ్య డివిజన్లతో పాటు- నందిగామ డివిజన్, మైలవరం డివిజన్, మహిళా పీఎస్ పరిధిలో వేధింపుల నిరోధక చట్టానికి సంబంధించి 31 పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్, 30 పెండింగ్ ట్రయల్ కేసులు ఉన్నట్లు- వివరించారు. అట్రాసిటీ- కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

### జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు

### ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మొహరింపు

### ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్

హైదరాబాద్ : నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట బైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ-పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ-గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు- గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు-చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

### పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

### కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ

హైదరాబాద్ : పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేందప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఊచించారు.

## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

### సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి : డీజీపీ జితేందర్ వెల్లడి

హైదరాబాద్ : వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ-మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీ షటిల్ బస్సులు అందుబాటులోకి తేవడం వంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల మధ్య భద్రత విషయంలో అంతరాన్ని తగ్గించడమే ఈ సమావేశ ఉద్దేశం అన్నారు. పరిశ్రమల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు- జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ సమావేశం వాణిజ్య, పరిశ్రమల రంగం నుంచి విశేష స్పందన పొందింది. భద్రత , నిఘాపై ప్రభుత్వ నిర్ణయాలు పరిశ్రమల విశ్వాసాన్ని పెంచుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది.

## సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

### తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు

హైదరాబాద్ : సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

## కడియం శ్రీహరి రాజకీయ కృతఘ్నుడు

### కెసిఆర్ భిక్షతోనే ఎదిగిన కడియం

### ఎదురుదాడికి దిగిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ : స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయ వేదికపై ఈ స్థాయి వ్యక్తిగత వ్యాఖ్యలు కావడం హాట్ టాపిక్‌గా మారింది. తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఆయన మాట్లాడుతూ, చనిపోయిన పాము కొన తోకకు ప్రాణం ఉన్నట్టు కడియం రాజకీయం ఉండేది అంటూ ఘాటుగా స్పందించారు. కడియం శ్రీహరికి రాజకీయ జన్మ ఇవ్వడంలో ముందుగా కేసీఆర్ పాత్ర ఉందని, రెండోసారి పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతోనే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ లభించిందని రాజయ్య పేర్కొన్నారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పాత్రను ప్రస్తావిస్తూ, వేడినీళ్లకు చన్నీళ్ల లాగా రాజేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. అభివృద్ధి విషయాల్లో ఆయన పాత్ర గణనీయమైందని అన్నారు. కేసీఆర్ మాటల్లో ఎప్పుడూ కడియం పేరు రాలేదని, అయినప్పటికీ ఆయన తన స్థాయిని మరిచి ప్రెస్ మీట్‌లో సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక కడియం శ్రీహరి పాలన గురించి మాట్లాడుతూ, ఇప్పుడిది ప్రజాస్వామ్యం కాదు, అక్రమ అరెస్టులతో ఒక వర్గానికి అనుకూలంగా పాలన సాగుతోంది. ప్రజల స్వేచ్ఛలు హరించబడుతున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా... రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలకు జీవితాంతం గులామ్‌గిరి చేయాల్సిన బాధ్యత నీ మీద ఉంది అంటూ రాజయ్య హెచ్చరించారు. ఆయన కడియంపై ఆస్తుల విషయమై కూడా ఆరోపణలు చేశారు. దేవనూరు పరిసర ప్రాంతాల్లో బినామీ పేర్లతో భూములు ఉన్నాయా? కుటుంబంతో కలిసి పాలేరు ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్నావా?' అంటూ ప్రశ్నలు సంధించారు. మొత్తం 23 మంది రైతులకు చెందిన 43 ఎకరాల 38 గుంటల భూమిని బినామీ పేర్లతో స్వాధీనం చేసుకున్నారని పేర్కొంటూ, ఇది వాస్తవం కాదా? అంటూ రాజయ్య నిలదీశారు. నీవు పతనమవుతున్న వ్యక్తివి అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## టిడిపి నేతల వ్యాఖ్యలు గర్హనీయం

### కొందరు పోలీసుల తీరుపైనే జగన్ విమర్శలు

### మాట తప్పిన చంద్రబాబును చీటర్ అనాల్సిందే

### మాజీమంత్రి అబంటి రాంబాబు ఫైర్

గుంటూరు : ఇటీవల లింగమయ్య హత్య అనంతర పరిణామాలపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ పై రౌడీ, సైకో అంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు అంబటి రాంబాబు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీళ్ళు వీళ్ళ ఇష్టం వచ్చినట్లు- మాట్లాడతారా? అంటూ ప్రశ్నించిన అంబటి, చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, ఆయనకే చీటర్ బిరుదు సరిపోతుందని వ్యాఖ్యానించారు. అంబటి మాట్లాడుతూ, రాష్ట్రంలో హత్యలు, హత్యా యత్నాలు జరుగుతున్నాయని, అయితే పోలీసులు వాటిపై సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కొంతమంది పోలీసులకు అసలు పోస్టింగ్‌లు ఇవ్వరు, కోర్టు వెళ్లినా తప్ప కేసులు నమోదు చేయడం లేదుని అన్నారు. అంతేకాదు, ఆయన తానే వ్యక్తిగతంగా కేసుల నమోదు విషయంలో అడిగితే తనపైనే కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబటి తన వ్యాఖ్యలలో డీజీపీపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుమతి తీసుకుని కలుసుకోవడానికి వెళ్ళినా ఆయన కలవలేదని అంటూ వ్యాఖ్యానించారు. పోలీస్ వ్యవస్థ కొంతమందికి మాత్రమే సేవలందిస్తోందని ఆరోపించిన ఆయన, అలాంటి వారిని బట్టలూడదీసి నిలబెడతామని అంటూ హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ ఇటీవల కొన్ని పోలీసు వర్గాలకు హెచ్చరికలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేసిన అంబటి, జగన్ ఒక్క సెక్షన్ పోలీసుల గురించి మాత్రమే అన్నారు. గతంలో చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడు ఎలా మాట్లాడారో ప్రజలందరికీ గుర్తుందని అన్నారు.

# సంపాదకీయం

## వడ్డీలు.. పన్నుల్లో హేతుబద్ధత ఉండాలి !

ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమనించాల్సి ఉంది. ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతొ భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. చికెన్, మటన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఆక్వా సామాన్యులకు అందుబాటు లోకి లేదు. దానిని ప్రజల చెంతకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. ప్రజలకు మనదేశంలో లభిస్తున్న ఆహార ఉత్పత్తులు సరసమైన ధరలకు చేరాలి. ప్రధానంగా రొయ్యలను ఇంటింటికీ చేరుకునేలా చేయాలి. 140 కోట్లు జనాభా ఉన్న మనదేశంలో మాంసాహారులు కూడా ఎక్కువే. అమెరికా సుంకాలకు భయపడి కూర్చోకుండా ఆక్వాను ప్రజలకు అందించేలా ప్రణాళికలు చేయాలి. ఇకపోతే ట్రంపం సుంకాలను విమర్శిస్తున్న మనం ..మనవద్ద మోడీ సుంకాలను పట్టించుకోవడం లేదు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే జిఎస్టీ వడ్డింపులు భారీగా తగ్గాలి. ఉచిత పథకాలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలి. తాయిలాలను పక్కన పెట్టాలి. కిలో రూపాయికే బియ్యం పథకానికి పాతరేయాలి. వడ్డీరేట్లు మరింతగా తగ్గాలి. విద్యార్థులు తీసుకునే విద్యారుణాలపై వడ్డీ నామమాత్రంగా ఉండేలా చూడాలి. ఇలా ఆలోచన చేసినప్పుడే, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపాదించింది తిండికి కూడా సరిపోకపోతే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని పాలకులు, వారికి సలహాలు ఇస్తున్న మేధావులు గుర్తించాలి.

# ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం



### ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి

### ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్

న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు-గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్-చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. తాజాగా సుంకాల ప్రకటనతో మార్కెట్లు ఎలా గట్టెటెక్కుతాయో వేచి చూడాల్సిందే.

## దేశీయంగా సంస్కరణలకు ఇదే సమయం

### ట్రంప్-చైనా సుంకాల నేపత్యంలోజాగ్రత్తగా ఉండాలి

### మాజీ ఆర్‌బిఐ గవర్నర్ రఘురామ రాజన్



న్యూఢిల్లీ : ప్రస్తుతం అమెరికా-చైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడినప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధి పొందుతుందన్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలని అన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా .. టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి.. వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను అవకాశాలుగా భావించి భారత్ నిర్ణయం తీసుకోవాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా దేశీయంగా సంస్కరణలను చేపట్టాలని చెప్పారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు- ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు. బీజింగ్‌తో న్యూదిల్లీ వాణిజ్య లోటు- ఉన్నా.. బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి.. ఫెడ్ వడ్డీరేట్లు- తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో.. సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే.. అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టు-బడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతోపాటు-.. పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.భారత్‌కు సేవారంగ ఎగుమతులకు మాత్రం టారిఫ్‌ల సెగ తాకలేదని చెప్పాలని రాజన్ వివరించారు. ఇటీ-వల కాలంలో దేశంలో సేవారంగ ఎగుమతులు తయారీ రంగాన్ని దాటేశాయన్నారు. ఇక అమెరికా టారిఫ్‌లు భారత్‌లో ద్రవ్యోల్బణ నియంత్రణకు కూడా ఉపయోగపడే అవకాశాలున్నాయని చెప్పారు. భారత ఎగుమతులు తూర్పు ఆసియా వంటి మార్కెట్ల వైపు చూస్తాయని.. అదే సమయంలో దేశీయ మార్కెట్లు- కూడా వాటిని ఆకర్షిస్తాయని చెప్పారు. ఇక చైనా ఉత్పత్తులకు అమెరికాలో ప్రవేశం కష్టం కావడంతో.. భారత్ వైపు మళ్లే అవకాశం ఉన్నట్లు- వెల్లడించారు. ఇక టారిఫ్‌లు ఇలానే కొనసాగితే మాత్రం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడే ప్రమాదం ఉందని రాజన్ అంచనా వేశారు.

## గృహవినియోగదారులకు శుభవార్త

### మరింత తగ్గనున్న ఇఎంఐ భారం

హైదరాబాద్ : రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. స్తబ్దుగా ఉన్న రియల్ రంగానికి ఇది బూమ్ ఇస్తుందని రియల్ ఎస్టే వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు- తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తంచేశాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తంచేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత వేగం అమలుచేసి.. వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు-పై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి. ఒకవేళ ఫిబ్రవరి నెల ప్రయోజనాన్ని ఇప్పటికీ బ్యాంకులు తగ్గించకపోతే మే నెల నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఆర్‌బిఐ వరుసగా రెండోసారి కూడా రెపో రేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇలా వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాది ఇది రెండోసారి. ఫిబ్రవరి 7న కూడా 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అంతేకాదు భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఈఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగదారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఈఎంఐ తగ్గనుంది. ముఖ్యంగా 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెండు దఫాల్లో ఇప్పటివరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఈఎంఐ తగ్గుతుంది.

## చేసిందంతా ఆయనే!

మహాభారతంలో మహామహాయోధులందరూ ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొన్నవారే. కాని, ఒక్క కృష్ణభగవానుడు మాత్రం ఎలాంటి ఆయుధమూ పట్టలేదు. ఎదురుపడి పోరాటమూ చేయలేదు. కేవలం రథసారథిగానే ఉన్నట్లు కనిపించాడు. మహాసంగ్రామాన్ని ఓ సాక్షిలా గమనించాడు. కాని, ఆ రణరంగమంతా ఆ రుక్మిణీనాథుడి కనుసన్నల్లోనే ముందుకు సాగిందన్నది జగద్విదితం. అకర్మలో తీవ్ర కర్మ దాగి ఉంటుందనటానికి అంతకుమించి తార్కాణం లేదు. ఇదే విషయాన్ని బర్బరీకుడి వృత్తాంతం తెలియజేస్తుంది. కురుక్షేత్ర సంగ్రామ సమయంలో దేశంలోని రాజులందరూ కౌరవ, పాండవ పక్షాలలో చేరారు. యోధానుయోధుడైన బర్బరీకుడు కూడా కురుక్షేత్రం చేరుకుంటాడు. ఏ పక్షం బలహీనంగా ఉంటే అందులో చేరుతాను అంటాడు బర్బరీకుడు. యుద్ధంలో బలాబలాలు మారుతూ ఉంటాయి. బర్బరీకుడు ఎవరి పక్షం వహించినా యుద్ధం ఫలితం తేలదు. కాబట్టి, శ్రీకృష్ణుడు బర్బరీకుడి తలను ఇవ్వమని కోరుతాడు. అయితే మొండెం నుంచి వేరైన తన తల కురుక్షేత్ర యుద్ధాన్ని చూసేలా వరం కోరుతాడు బర్బరీకుడు. శ్రీకృష్ణుడు సరేనంటాడు. అలా బర్బరీకుడి శిరస్సు కురుపాండవ సంగ్రామం అంతా వీక్షిస్తుంది. యుద్ధం పూర్తయిన తర్వాత శ్రీకృష్ణుడు బర్బరీకుడి శిరస్సుతో 'యుద్ధం చూశావా?' అని అడుగుతాడు. అప్పుడు బర్బరీకుడు 'దేవా! యుద్ధం జరిగినన్ని రోజులూ కురుక్షేత్రంపై గిరగిర తిరిగిన నీ సుదర్శన చక్రం తప్ప నాకు మరేమీ కనిపించలేదు' అంటాడు. ఏం చేయకున్నా.. అంతా శ్రీకృష్ణుడే చేశాడు అనడానికి నిదర్శనమిది.



ఆధ్యాత్మికం

## ఐడిఓసి వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వేసవి కాలంలో ప్రయాణికులకు, కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని, చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర.....!



**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని పారువెల్ల, ఖాసింపేట్, చాకలివానిపల్లి గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నాయకులు చేపట్టారు. పాదయాత్ర ద్వారా రాజ్యాంగ పరిరక్షణ, గాంధీ జీ, అంబేద్కర్ ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు జెల్ల రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎఎంసి డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్సీ సెల్, బీసీ సెల్, మహిళా సెల్ , యూత్ కాంగ్రెస్, వివిధ సంఘాల నాయకులు నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఖనిలో కల్తీ అహార పదార్థాల గుర్తింపు

**- సదరు దుకాణం యజమానికి 20 వేల ఫైన్, చట్ట ప్రకారం చర్యలు**

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ సూచనలు**







**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గడువు తేదీ దాటిన ముడి పదార్థాలతో అపరిశుభ్ర వంటశాలలో కేకులు , స్వీట్లు తయారు చేస్తూ అక్రమ సంపాదన కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులలో విక్రయిస్తున్న గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని సిరి కేక్స్ అండ్ మోర్ దుకాణ నిర్వాహకుడికి రామగుండం నగర పాలక సంస్థ ఇరవై వేల రూపాయల జరిమానా విధించింది. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు బుధవారం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆద్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఏనాడో కాలం చెల్లిన రసాయనాలు, ఇతర పదార్థాలతో కేకులు, స్వీట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించి జరిమానా విధించారు. చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో పిల్లలు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలి




**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాలను చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్, ఔట్రిచ్ వర్కర్ రమేష్, సిహెచ్ఎల్ కేస్ వర్కర్ సాయికిరణ్ తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆవుల సంపత్ మాట్లాడుతూ.... బాలల హక్కులపై స్మార్ట్ ఫోన్ సోషల్ మీడియా ద్వారా వచ్చే అనర్థాలు, హాస్టల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు,వేసవి సెలవులలో ఊర్లలో చెరువులు, బావుల దగ్గరికి ఈతకు వెళ్లద్దని సూచిస్తూ చాక్లెట్స్ కుల్ఫీలు ఐస్ క్రీమ్స్ ద్వారా పిల్లలకు మత్తుపదార్థాలు సరఫరా చేస్తున్నారని కాబట్టి వీటికి తినకుండా పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా ఆపద ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కానీ 9490881098 కి కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోలి జగన్నాథం, డిసిపియు ఔట్రిచ్ వర్కర్ రమేష్, సిహెచ్ఎల్ కేస్ వర్కర్ సాయికిరణ్, పాఠశాల టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

## ◆ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో గోనెసంచి టార్పర్లను అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. ధాన్యం క్వింటాలుకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2,320, సాధారణ రకానికి రూ.2300 అందిస్తుందని తెలిపారు. రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తొర్రూరులో గత యాసంగిలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 1.13 లక్షల బస్తాలను కొనుగోలు చేసి రూ. 9.96 కోట్లు అందించిందని తెలిపారు. సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. యువ వికాసం పథకం యువతకు ఎంతో ఉపయోగమన్నారు. త్వరలో సొంత ఇల్లు కల నెరవేరుతుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు అందిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. వెలికట్ట అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. దోనబండ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తొర్రూరులో మినీ బ్యాంకు ఏర్పాటుకు రూ.5 కోట్లు చేయించామన్నారు. రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు పాపిరెడ్డి, టీకు నాయక్, వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మహిళ మండల నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, జలకం శ్రీనివాస్, చెవిటి సధాకర్, సురేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న, తూనం శ్రావణ్ కుమార్, యాకూబ్ రెడ్డి, గౌతం రెడ్డి, జాటోత్ రవి నాయక్, స్థానిక నాయకులు వెంకట సాయిలు, బిక్షపతి, కుమార్, బందు వెంకన్న, రాం లాల్, యాకూబ్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

**• కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన • ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలి • సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు హమాలి, వాహనాల ఏర్పాటు • ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ అందించిన అదనపు కలెక్టర్ డి.వేణు**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యాసంగి మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సుమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు. వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడ తాయని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ ఓపిఎంఎస్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓపిఎంఎస్ ట్యాబ్ లను చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాలను ఎర్ర రంగు దారంతో, దొడ్డు రకం దాన్యం బస్తాలను పచ్చ రంగు దారంతో కొట్టాలని, సన్న రకం దాన్యం సంచలపై ఎరుపు రంగుతో ముద్రలు వేయాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం దాన్యం దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు హమావెల్లి బ్యాచ్ లను, వెయింగ్ కాంటాలను ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం రవాణా చేసేటప్పుడు కూడా సన్న రకం దొడ్డు రకం వేర్వేరు లారీలో పంపాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలులో ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సెంటర్ ఇన్చార్జిలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఒగ్గుడోలు కళాకారులు అభివృద్ధి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 09:** తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఒగ్గుడోలు కళాకారుల అభివృద్ధి సాధ్యమని మల్లికార్జున స్వామి ఒగ్గుడోలు కళాబృందం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలవేన రమేష్ పేర్కొన్నారు. మంథని మండలం నాగపల్లి గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు చొరవతో, కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో, సాంస్కృతిక పర్యాటకశాఖ, మల్లికార్జున స్వామి ఒగ్గుడోలు కళాబృందం అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారులకు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.... ఒగ్గు డోలు కళాకారుల తరఫున మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని, త్వరలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శిక్షణ క్యాంపు మరలా ప్రారంభించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణ క్యాంపుకు భారీ ఎత్తున స్పందన వచ్చిందని, సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఫిట్టర్ సంపత్ రావు పై విచారణ పూర్తి..

**- ఆర్డీ.ఏం.ఏ. షాహిద్ మసూద్**

**జమ్మికుంట ఏప్రిల్ 9 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఫిట్టర్ సంపత్ రావు పై విచారణ చేయాలని పబ్బు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు పై నివేదిక కై బుధవారం ఆర్డి. ఎం. ఏ. షాహిద్ మసూద్ విచరణ చేపట్టి సంపత్ రావు, ఫిర్యాదు దారు పబ్బు శ్రీనివాస్ లను పూర్తిగా విచారణ నిర్వహించారు. ఫిట్టర్ విధులకు కావలసిన ఎటువంటి పత్రాలు లేకండా విధులు నిర్వహిస్తున్నారని, ఇచ్చిన ఫిర్యాదు అధారంగా విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంపత్ రావు యొక్క ఐటిఐ సర్టిఫికేట్ పరిశీలన చేసి ఈ సందర్భంగా ఆర్డీ.ఏం. ఏ మాట్లాడుతూ పూర్తి నివేదకను సి.డి.ఏం. ఏ. అధికారికి హైదరాబాద్ గారికి అందజేయనునట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్, జి రాజి రెడ్డి మేనేజర్, గుర్రపు శ్రీనివాస్ (మేనేజర్ ఆర్ డి) తదితరులు పాల్గొన్నారు.



## ఏసీపీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మెన్ ఇంగిలే రామారావు



**ఇల్లందకుంట ఏప్రిల్ 9 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ని బుధవారం హుజరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఇల్లందకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇల్లందకుంట లోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన శ్రీనివాస్ జీ ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని రామారావు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడ్డ పోలీసులకు తమ పాలకవర్గం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపానని బ్రహ్మోత్సవాల విజయవంతం కావడానికి పోలీస్ శాఖ అందించిన సహకారం మరువలేనిదని రామారావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్ గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## కోడి పుంజు కోసం వెళ్లి బావిలో పడి వ్యక్తి మృతి..!



**మంథని, (ది క్రైమ్ న్యూస్), ఏప్రిల్ 9:** కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామానికి చెందిన నామని రాజేశం (70) అనే వ్యక్తి బుధవారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నామని రాజేశం సిద్దిపల్లెలోని తన వ్యవసాయ భూమిలో సాగు చేసిన వరి పంట కోతకు రావడంతో సంప్రదాయ పద్ధతిలో కోడి పుంజును కొనుక్కుని పోత లింగన్న గుడి వద్ద కోసేందుకు సంచిలో నుండి కోడి పుంజును బయటకు తీశాడు. ఈ క్రమంలో కోడి పుంజు ఎగిరిపోయింది. దానిని దొరకబట్టే క్రమంలో ఎగిరిన కోడి పుంజు బావులోకి దూకింది. దానిని పట్టుకునే క్రమంలో రాజేశం ప్రమాదవ శాత్తు కాలు జారీ వ్యవసాయ బావిలో పడిపోయాడు. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవ్వరు లేకపోవడంతో రాజేశం బావిలోనే మృతి చెందాడు. కోడి కోయడం కోసం పొలం వద్దకు వెళ్లి తిరిగిరాక పోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి పరిశీలించగా ఆ బావిలో పడిపోయినట్లు గుర్తించారు. ఈ మేరకు కమాన్ పూర్ పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి చేరుకొని పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ బావిలో నుండి రాజేశం మృతదేహన్ని బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కమాన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# టీబీ రహిత గ్రామాలను తయారు చేయాలి

◆ ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి ◆ గ్రామాలలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం ◆ ఏప్రిల్ 11న 6 సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలను మానిటరింగ్ చేయాలి ◆ ఏప్రిల్ 20 లోపు నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేయాలి ◆ స్థానిక సంస్థల పాలన పై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని అన్ని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం స్థానిక సంస్థల పాలన పై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.త్రాగు నీటి సరఫరా, సమ్మర్ క్యాంప్ నిర్వహణ, ఉపాధి హామీ పనులు, గ్రామాలలో, పట్టణాలలో పారిశుధ్యం, టీబీ నివారణ చర్యలు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల,వంటి వివిధ అంశాలపై కలెక్టర్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఏప్రిల్ 11న జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాలలోని ప్రతి వార్డులో 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఎదుగుదల మానిటరింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పిల్లల వివరాలను గుర్తించి ప్రతి శుక్రవారం అందరూ అంగన్వాడీ కేంద్రం వచ్చేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పిల్లవాడు ఎదుగుదల వివరాలను పక్కగా నమోదు చేయాలని అన్నారు. ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం ప్లస్, ఇతర పోషక ఆహారం ఆందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న వెయింగ్ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్‌లో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులను కూడా ఫిజికల్ దరఖాస్తులు సమర్పించాలని, దీని పై గ్రామాలలో టాం టాం ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. యువత ఏర్పాటు చేసే వ్యాపార యూనిట్ల ఆమోదయోగ్యంగా ఉండాలని, అందరు ఒకే రకమైన యూనిట్లు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో పిల్లలతో ప్రతి రోజూ ఎంగేజ్ చేసేందుకు ఆసక్తి ఉన్న డిగ్రీ విద్యార్థులు వాలంటీర్లు గా పని చేసేందుకు ఆసక్తిగా ఉంటే సదరు వివరాలు ఏప్రిల్ 20 వరకు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన 1940 ఇందిరమ్మ ఇండ్ల త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేస్తే మొదటి విడత లక్ష రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు.ఉపాధి హామీ పథకం క్రింద కూలీలు సంఖ్య , సరాసరి కూలీ పెరిగేలా పంచాయతీ కార్యదర్శుల చూడాలని అన్నారు.32 వేల నూతన రేషన్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం 340 పైగా లాగిన్ ఇచ్చామని, ఏప్రిల్ 20 లోపు పంచాయతీ కార్యదర్శుల, మున్సిపల్ అధికారులు వీటి స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు.సమ్మర్ సీజన్ లో త్రాగు నీరు సరఫరా ఈ సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రతి వారం మండల స్థాయిలో కన్వెర్జెన్స్ సమావేశం నిర్వహించి త్రాగు నీటి సరఫరా పర్యవేక్షించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా మీ గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఉన్న సెమీ ఆర్ఫన్, అనాథ పిల్లల జాబితా మే 10 లోపు అందిస్తే వారిని గురుకుల పాఠశాలలో జాయిన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కంటి చూపు సమస్య, వినికిడి సమస్య ఎవరికైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, అవసరమైన పరికరాలు లేదా శస్త్ర చికిత్స నిర్వహణ చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామాలలో టీబీ నివారణ కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీబీ నిక్షయ యాత్ర ద్వారా గ్రామాలలో టీబీ లక్షణాలు గల వ్యక్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మన గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశసేవకు అంకితమైన ఏకైక పార్టీ బిజెపి

• బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు బాస్కరాచారి



**గన్నేరువరం(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో 45వ వ్యవస్థాపక దినోత్సవ అభియాన్ లో భాగంగా బుధవారం బిజెపి మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు బాస్కరాచారి హాజరై మాట్లాడుతూ.....ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగి, వరల్డ్ లార్జెస్ట్ పార్టీగా అవతరించి నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ బిజెపి అని కొనియాడారు. 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం , త్యాగాలతో ఎదిగిన బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు పార్టీకి చేసిన కృషి, సేవలు మరువలేనివని,నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా పగలు రాత్రి శ్రమిస్తూ దేశసేవ, ప్రజాసేవకై పరితపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వం ఇస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చి పంపిణీ చేస్తూ గొప్పగా చెప్పుకుంటోందని రంగు బాస్కరాచారి మండిపడ్డారు. కార్యక్రమంలో ఏలేటి చంద్రా రెడ్డి, విలాసాగరం రామచంద్రం, గుంటుక శంకర్, అరికాంతం అనిల్ రెడ్డి, మచ్చ బాలరాజు, గాదె వెంకన్న, బండి తిరుపతి, అటికం రామ చంద్రం, రాజిరెడ్డి, మల్లా రెడ్డి, లక్ష్మీ పతి, నర్సింహ స్వామి, వేణు, సాయి, గణేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం..



**జమ్మికుంట ఏప్రిల్ 9 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్నె కృష్ణ, కొలకాని రాజు మాట్లాడుతూ బిజెపి పార్టీ స్థాపించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రతి బూత్ స్థాయిలో బూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు బిజెపి జెండా ఎగురవేసి, బిజెపి జెండాలతో వాడ వాడాలో ర్యాలీ నిర్వహించాలని, బిజెపి పార్టీ ఈ నలభై ఐదు సంవత్సరాల కాలంలో పార్టీ దేశానికి చేసిన సేవలను, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని, అంబేద్కర్ కాంగ్రెస్ పాలనలో ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిని రంగంలోకి దింపి అంబేద్కర్ పార్లమెంటులో అడుగు పెట్టకుండా అడ్డుకుందని, కాంగ్రెస్ అరవై సంవత్సరాల పాలనలో కనీసం అంబేద్కర్ కు భారత రత్న అవార్డు కూడా ఇవ్వలేదని ఇప్పుడు అంబేద్కర్ ఫోటో పట్టుకొని రాజకీయం చేస్తుందని ఇది ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు, ఆర్టికల్ 370 రద్దు ద్వారా కాశ్మీర్ ఈరోజు ఉగ్రవాద దాడుల లేకుండా ప్రశాంతంగా ఉందని, పర్యాటక కేంద్రకంగా ఈ నాలుగు సంవత్సరాలలో ఊహించని విధంగా అభివృద్ధి చెందిందని, త్రిపుల్ తలాక్ తొలగించి ముస్లిం మహిళలకు అండగా నిలిచిందని, నరేంద్ర మోడీ పండిత్ దీన్ ధయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాన్ని నమ్మి అటల్ బిహారీ వాజపేయి, అద్వానీ ఇద్దరు కలిసి బిజెపి పార్టీ ని 1980 ఏప్రిల్ 6 తేదీన స్థాపించబడింది అని దానిని ఇప్పుడు నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని అన్నారు, ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రాజేష్ ఠాకూర్, కొరె రవిందర్, మోతె స్వామి, కైలాసకొటి గణేష్, బచ్చు శివన్న, కొమ్ము అశోక్, రాచపల్లి ప్రశాంత్, వేముల జగన్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కేస స్వరూప, కనుమల్ల లక్ష్మి, భాగ్య, రాకేష్ ఠాకూర్, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఎర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా పూజ సామాగ్రి గిఫ్ట్ స్టోర్ ప్రారంభం

• తమ ఆహ్వానని మన్నించి విచ్చేసినందుకు ఘన సన్మానం బిజెపి నేతలు





**శామీర్ పేట, ఏప్రిల్ 09 (ది క్రైమ్ న్యూస్):** ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదిగా పూజ సామాగ్రి స్టోర్ ప్రారంభించారు.శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి పూజ సామాగ్రి, గిఫ్ట్ స్టోర్ ను బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ బుదవారం ప్రారంభించారు. వారికి తుమ్మ రాజేష్ షాప్ ఓనర్ పూల గుచ్చలు విచ్చి, శాలవతో ఘనంగా సత్కరించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ఈటల రాజేందర్ కు బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలు స్వయంకృషితో ఎదగడం చాలా సంతోషంగా ఉందన్నారు. తను అంచలంచలుగా ఎదుగుతూ పదిమందికి ఉపయోగపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు పి విక్రమ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్, ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వంగరి హృదయ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అల్లం శ్రీనివాస్, చేనేత జిల్లా సేల్ కో కన్వీనర్ నారా నిరంజన్ బాబు, బిజెపి నాయకులు తుమ్మ వివేకానందు, గౌరారం రమేష్ ఇప్ప బ్రహ్మానందరెడ్డి, గట్టు హరిశంకర్, మల్యాల మహేష, గుదే శరత్ కుమార్, వల్లపు రాంబాబు, పెద్దబాల శ్రీకాంత్, బిజెపి బూత్ అధ్యక్షులు చిట్కుల సత్యనారాయణ, మెడబోయిన యాదగిరి, మంచినీళ్ల రాకేష్, వేముల శ్రీకాంత్ రెడ్డి, ఎనమైన సంతోష్ కుమార్, కన పోయిన సూర్య శేఖర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న బాల్యమిత్రులు..



**జమ్మికుంట ఏప్రిల్ 9 (ది క్రైమ్ న్యూస్):** సృష్టిలో స్నేహాన్ని మించింది మరొకటి లేదు. ఆపదలో ఉన్న తోటి మిత్రుడు కుటుంబానికి అండగా మేమున్నామంటూ తమ ఆత్మీయ ఉదారత చాటుకోవడమే కాకుండా ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు చిన్ననాటి స్నేహితులు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని పాఠశాలలో కల్లేపల్లి మురళి బాల్య మిత్రులతో కలిసి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేశాడు. తన తోటి స్నేహితులు వివిధ వృత్తుల్లో స్థిరపడి ఉండగా చిన్ననాటి స్నేహితుడైన కల్లేపల్లి మురళి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో మురళి భార్య సైతం మృతి చెందడంతో ఆ కుటుంబ పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు తమకు తోచిన విధంగా డబ్బులను జమ చేసి దాదాపు 18,500 కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా చిన్ననాటి మిత్రుడు పిల్లలకు తామంతా అండగా ఉన్నామని కష్ట కాలంలో ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ఆ పిల్లలకు మార్గదర్శకం చూపే విధంగా ఆలోచనలు చేస్తూ అండగా ఉంటున్నారు. చిన్ననాటి మిత్రుడికి మేమంతా అండగా ఉన్నామంటూ చేయూతని అందించడం గొప్పదనమని స్థానికులు కొనియాడారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌ను అభినందించిన ఆర్డీ.ఎం.ఏ. షాహిద్ మసూద్..



**జమ్మికుంట ఏప్రిల్ 9 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూళ్లలో 100 శాతం వసూళ్లు చేసి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ను బుధవారం ఆర్డీ.ఎం.ఏ. షాహిద్ మసూద్ అభినందించినారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన ఆస్థి పన్నుల వసూళ్లలో 5 % మినయింపు లో ఏప్రిల్ 30 వరకు వసుల్ చెయ్యాలని ప్రజలకు అదిక మొత్తం అవగాహనా కల్పించి ఎక్కువ మొత్తంలో ఆస్థి పన్నుల వసూళ్ళు చేయాలని కోరినారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్ , టి పిఓ శ్రీధర్ , జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి , రెవెన్యూ ఇన్ స్పెక్టర్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, హెచ్ ఏ మహేష్, బోళ్ళ సదానందం, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన బాలసాని జంపయ్య( 46) గీతా కార్మికుడు బుధవారం రోజున తాటి చెట్టు పై నుండి కిందపడి తలకు, కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలై అస్వస్థకు గురి అయిన బాలసాని జంపాయను ముత్తారం కల్లు గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు తీగలశ్రీనివాస్ఇతరసభ్యులుకలిసిహుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 40ఏళ్ళుగా ఓకే పాఠశాలకు స్వీపర్

### పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామస్తులు



**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చీమలకుంట పల్లెలోని ప్రభుత్వ పాఠశాల స్వీపర్ గా విధులు నిర్వహిస్తున్న బల్ల లింగన్న పదవి విరమణ పొందగా బుదవారం పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.తిమ్మాపూర్ మండలం వచ్చునూరుకు చెందిన లింగన్న 1985 నుండి నేటివరకు గత 40 సంవత్సరాలుగా చీమలకుంటపల్లి పాఠశాలకు మొదట కాలినడకన తరువాత సైకిల్ పై ప్రస్తుతం ద్విచక్ర వాహనంపై వస్తూ 75రూపాయల నుండి ప్రస్తుతం 5000వేలు చాలీచాలని జీతం పొందినా కూడా అప్పటి నుండి ఇప్పుడున్న ప్రభుత్వాలు లింగన్నను గుర్తించి పర్మినెంట్ చేయకపోవడంతో పించన్ ఆప్షన్ కూడా లింగన్నకు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. స్వీపర్ గా చిన్న జీతమైప్పటికీ పర్మినెంట్ అవుతుందనే ఆశతో ఎదురుచూసినా ప్రభుత్వం పర్మినెంట్ చేయలేదని తన పెద్దకొడుకు ప్రమాదంలో చిన్న కొడుకు అనారోగ్యంతో మృతి చెందినా ఆర్థికంగా కుటుంబ పరిస్థితి దెబ్బ తిన్నా ఉద్యోగాన్ని వదలకుండా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ 40 సంవత్సరాల నుండి విద్యార్థులకు గ్రామానికి ఎన్నో సేవలందించి అభ్యాతగా గుర్తింపు పొందిన మహోన్నత వ్యక్తి లింగన్న అని గ్రామస్తులు కొనియాడారు.లింగన్న కుటుంబ పరిస్థితికి చలించిన పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు తమ వంతు సహకారంగా 41,116 ఆర్థిక సహాయాన్ని లింగన్నకు అందజేసి పదవి విరమణ పొందుతున్నందుకు కన్నీటి పర్యంతమైయ్యారు.ఈ సందర్భంగా లింగన్న దంపతులిద్దరికీ శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలతో పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో స్వీపర్ లింగన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

## - ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల అందజేత







**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మైరాడా సిడార్ కాటన్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ తొర్రూరు మరియు మైనారిటీ పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశం పైన అవగాహన కల్పించడానికి రాతపూర్వక పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన వారికి బహుమతులు, పరీక్ష ప్యాడ్ లు, మార్కర్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, మైరాడ సిడార్ ప్రతినిధులు పచ్చిమట్ల మమత, కుంట అమల తదితరులు పాల్గొనడం జరిగింది.

# పొన్నల గ్రామంలో సౌకర్యాలు లేవని ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం

## - పొన్నాల గ్రామ బాధితుల తరపున బిజెపి నేతలు



**శామీర్ పేట, ఎప్రిల్ 09 (ది క్రైమ్ న్యూస్):** పొన్నల గ్రామంలో సౌకర్యాలు లేవని ఎంపి ఈటల రాజేందర్ కు వినతిపత్రంనీ బుధవారం గ్రామ ప్రజలు తరపున బిజెపి నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. శామీర్ పేట మండలం పొన్నాల్ గ్రామంలో ఉన్న సమస్యల గురించి వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజ్ గ్రామ పంచాయతీ, గవర్నమెంట్ స్కూల్లో ఉన్న సమస్యల గురించి పీఠ రాజేందర్ కు వివరించారు. సానుకూలంగా స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శీను, శామీర్ పేట మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ, శామీర్ పేట జనరల్ సెక్రటరీ రాయి కాంత్ రెడ్డి, శామీర్ పేట మాజీ అధ్యక్షులు కైరా యాదగిరి, యువ మోర్చా అధ్యక్షులు శరత్ కుమార్, పొన్నాల్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కావలి రాహుల్ ముదిరాజ్, 144 భూత అధ్యక్షుడు కావలి బాలేష్, 145 భూత అధ్యక్షుడు దేవుని రాము, సీనియర్ నాయకులు మురళి గౌడ్, మహేందర్, కిరణ్ గౌడ్, జాప సాయి, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు భరోసాగా షీ టీం...




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 9(ది క్రైమ్ న్యూస్):** మహిళలు, బాలికల భద్రతకు కరీంనగర్ కమిషనరేట్ లోని షీ టీం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంస్థలు ,మహిళలు పనిచేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నదని తెలిపారు. గడిచిన నెల రోజుల్లో మహిళలను వేధిస్తున్న వారిపై 08 క్రిమినల్ కేసు నమోదు అయినవని, 15 మంది పోకిరీలకు కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. 65 హాట్స్పాట్ నిఘావుంచాగా ఇంటర్ పరీక్ష కేంద్రలా వద్ద 16మంది పోకిరిలను రెడ్ హాండెడ్ గా పట్టుకొని కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు టి. సేఫ్ అప్ వినయోగించుకోవాలని, మీ ప్రయాణంలో భరోసా ఇస్తుంది అని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 8712670759 నెంబర్ కు లేదా డయల్ 100కు లేదా పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా మహిళలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని సూచించారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

# పుచ్చగింజల్ని వృద్ధాగా పారేస్తున్నారా? ఈ విషయం తెలిస్తే భద్రంగా దాచేస్తారు..

వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. రుచితోపాటు వేసవి తాపాన్ని నివారించడంలో పుచ్చకాయలు ఉపయోగపడతాయి. అయితే పుచ్చ కాయ విత్తనాలు వృద్ధాగా పారేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే పుచ్చకాయ మాదిరిగానే దాని గింజల్లో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పుచ్చకాయ గింజలను బయటకు తీసి నీటితో బాగా శుభ్రం చేయాలి. తర్వాత వీటిని పొట్టు తీసి ఎండలో బాగా ఆరబెట్టాలి. ఒలిచిన పుచ్చకాయ గింజలు కూడా మార్కెట్‌లో దొరుకుతాయి. జర్నల్ ఆఫ్ ఫార్మాకోగ్నోసి అండ్ ఫైటోకెమిస్ట్రీలో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. ఊపిరితిత్తులలో బ్యాక్టీరియా చేరడం వల్ల దగ్గు సంభవిస్తుంది. మీకు కూడా దగ్గు ఉంటే ఈ గింజలు తీసుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా పుచ్చ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. పుచ్చకాయ గింజలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కిడ్నీలలో ఏర్పడే రాళ్లను నియంత్రిస్తుంది. మూత్రపిండాలపై ఒత్తిడిని నివారిస్తుంది. ఇది నరాల, కండరాల సంకోచంలో సహాయపడుతుంది. ఈ పండు గింజలు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడతాయి.

# అధికారుల కనుసన్నలోనే అక్రమ ఇసుక దందా..!

- "మామూళ్లు"గా తీసుకుంటున్న అధికారులు...
- ఎక్కడ చుసిన ఇసుక డంపులే...
- తుతూ మంత్రంగా తనిఖీలు...





**ఎండపల్లి, ఏప్రిల్ 08(ది క్రైమ్ న్యూస్ ):** రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా మూడు పూవులు ఆరు కాయలుగా సాగుతుంది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. గత కొన్ని రోజుల నుంచి ఇసుక అక్రమ రవాణా నడుస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఎక్కడ చుసిన ఇసుక డంపులు ఉన్న ఆ వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదు. పేద ప్రజల గృహ అవసరాల కోసం వినియోగించుకోవాల్సిన ఇసుకను కొంతమంది అక్రమార్కులు వ్యాపారం చేస్తు అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇసుకను అధికారులు గృహ నిర్మాణం కోసం జిల్లా వ్యాప్తంగా వినియోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. దీనిని అలుసుగా తీసుకున్న ఇసుక దందా నిర్వాహకులు అంతర్గం మండలం మొర్మూర్ గ్రామం నుండి ఇసుకను అక్రమంగా తీసుకొచ్చి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి, ముంజంపల్లి, శానబండ, గోడిశాలపేట, గ్రామాలలో అక్రమంగా డంపు ఏర్పాటు చేసి రాత్రి వేళలో జేసీబీ, లారీల సహాయంతో వాటిని లోడ్ చేసుకుని హైదరాబాద్, జగిత్యాల వంటి ప్రాంతాలకు అధిక లోడుతో తరలించి అధిక సొమ్మును రాబట్టుకుంటున్నారు. ఇదంతా గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. వారు ఇదే దందాను ఎజెండాగా ఎంచుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక దందపై పెద్ద ఎత్తున విమర్శలు వెలుగెత్తుతున్న అధికారుల జాడ మాత్రం ఎక్కడా కనిపించడం లేదు ఆరోపిస్తున్నారు. జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఇప్పటికే ఇసుక డంప్లపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు ఆదేశాలు చేసిన అవి కాస్త కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల షరా 'మామూలు'గానే మారాయి. పట్టపగలే అధికారుల కార్యాలయాల ముందు నుండి అక్రమ ఇసుక తరలిస్తున్న అటువైపు కనీసం అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా అతివేగంగా, అజాగ్రత్తగా వస్తున్న ట్రాక్టర్ల వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగిన ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు అక్రమ ఇసుకను అరికట్టాలని అధికారులకు చెబుతున్న ఎండపల్లి మండల కేంద్రంలో మాత్రం అమలు కావడం లేదు. ఇసుక డంపు నిర్వహించే నిర్వాహకుల వద్ద అధికారులు మామూలు తీసుకొని వారికి సహకరిస్తున్నట్లు పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రాత్రి వేళలో పెట్రోలింగ్ నిర్వహించాల్సిన పోలీసులు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. ఇదంతా దందా జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక డంపులను స్వాధీనం చేసుకోవాలని, రాత్రి వేళలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి రవాణాను అరికట్టాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# జాతీయవాదమే నినాదం - సమైఖ్యతే మా లక్ష్యం

- భావితరాలకు విలువలతో కూడిన జర్నలిజం
- డబ్ల్యూజెఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా
- వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా జంగ సంపత్ యాదవ్ నియామకం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భావితరాలకు విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించే బాధ్యతను తమ యూనియన్ స్వీకరించిందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా తెలిపారు. రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, జాతీయవాద నినాదంతో జర్నలిస్టులను సమైఖ్యపరచడమే లక్ష్యంగా డబ్ల్యూజేఐ ముందుకు వెళుతోందన్నారు. అనేక యేళ్ళుగా జర్నలిజాన్ని వామపక్ష నేతలు తమ గుప్పిట్లో బందించారన్న ఆయన, క్రమంగా ఆ కబంద హస్తాల నుండి విముక్తిని పొందుతోందని, ఇది మంచి పరిణామమని అభిప్రాయం వ్యక్తం చేశారు. వామపక్ష జర్నలిజం వలన జర్నలిస్టులకు గానీ, సమాజానికి గానీ పెద్దగా ప్రయోజనం లేదని, దీన్ని గ్రహించిన అనేకమంది వర్కింగ్ జర్నలిస్టు డబ్ల్యూజేఐలో చేరుతున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందిననాడే అసలైన అభివృద్ధి జరిగినట్లని పేర్కొన్న ఆయన, చివరి జర్నలిస్టుకు సైతం ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని రజ్జాభయ్య స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడిగా జంగ సంపత్ యాదవ్ సమావేశం అనంతరం రజ్జాభయ్యా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎర్రోజు వేణుగోపాల్, అధ్యక్షుడిగా జంగ సంపత్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రేబెల్లి విజయభాస్కర్, కోశాధికారిగా తంగళ్లపల్లి మధుసూదన్, ఉపాధ్యక్షుడిగా రేవెల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శిగా దొమ్మటి రాజేష్, సహాయ కార్యదర్శులుగా పిట్టల స్వరూపారాణి, కార్యవర్గ సభ్యులుగా మథని క్రిష్ణ, పూసాల వెంకటేష్, పెర్క నీరజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన జంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా, రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ నరేష్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎర్రోజు వేణుగోపాల్‌లకు కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లాలోని జర్నలిస్టుల అందరిని సంఘటితం చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

# చెర్ల నీళ్లు.. చెరువెన్క పడుతానయ్

- కోతలు మొదలైనా కొనుగోళ్ల జాడలేదు
- నిద్రలో అధికారులు...
- సన్న బియ్యం మోజులో నాయకులు
- ఒక్క సెంటర్ కూడా దిక్కులేదు.

**( ది క్రైమ్ న్యూస్ ) బ్యూరో:** రాష్ట్రంలో రేవులేని పాలన సాగుతాంది. ఎండాకాలంల ఏకులడికి.... వానాకాలంల వడ్లు దంచినట్టు ఇప్పుడు చేయాల్సిన పనులు అప్పుడు... అప్పుడు చేయాల్సిన పనులు ఇప్పుడు చేసుకుంటా రేవుతావు లేని యవ్వారం నడుపుతాంది కాంగ్రెస్ సర్కారు. ముందుగాల నాట్లేసుకున్న రైతులు పొలాలు కోసే సంగతి ఈ అధికారులకు నాయకులకు తెలవదా? అదను మీద విత్తనం పెట్టకపోతే ఆసామికి పంట రాదు. వైపు తప్పి అమ్ముకుంటే గిట్టుబాటు రాదు. గీ ముచ్చట మేము కూడా రైతులమే అని చెప్పుకునే నాయకులకు తెలువదా? తెలుసు అనే అనుకుందాం... మరి ఎందుకు ఇంకా వడ్లను కొంటలేరు? అంటే ఇంకా యాల్ల గాలేదు అనుకుంటాండ్రు గావచ్చు. లేడికి లేచిందే పరుగు అన్నట్టు... వీళ్లు తీరుపారుగా బయలుదేరి భుజాలు సర్సుకుంట.. కొబ్బరికాయలు కొట్టుకుంట.. మీడియా ముందు డైలాగులు దంచుకుంట వచ్చేదాకా రైతులు పడిగాపులు కాయాల్నా? ఆ సామి తనకున్న భూమిని రేవు మీదనే వ్యవసాయం చేసుకుంటడు. ఎప్పుడు విత్తనాలను తెచ్చుకోవాలె, మందు బత్తాలకు పైకం ఎట్లా సర్దుకోవాలె.. పురుగు మందులకు ఏ షావుకారిని బతిలాడుకోవాలె.. ఇట్లాంటి పెద్ద పెద్ద పనులన్నీ కూడా రేవు తప్పకుండ వాళ్ల వీళ్ళ చేతులు పట్టుకోనైనా ఎల్ల బోసుకుంట పంట పండిస్తడు. అంతేగాని వర్షాలు పడ్డాక నెల రోజులకు విత్తనానికి పోడు. ఎంత చిన్న రైతైనా.. ఓ మోస్తరు భూసామైనా తన ఎవుసాన్ని రేవు మీదనే నడుపుకుంటడు.ఎల్లిన కాడికి పంట తీస్తడు. ఇప్పుడు ఆసామికి పంట పండిచ్చుడు ఒక ఎత్తైతే... పండిన పంటను అమ్ముకునుడు ఇంకో ఎత్తు అయితాంది. ఆరుగాలం కట్టబడి పండించిన పంటను అమ్ముకొనటానికి నెలల కానంగ ఎదురు సూసుడైతాంది. మొన్న అచ్చిన వానలకు ఉన్నది ఊడసుక పోతదా? అని భయపడ్డ రైతులను వానదేవుడైతే కరుణించిండు. కొంతమందిని మాత్రం ఏడిపించిండు. దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదన్నట్టు... వానదేవుని దయతో నాలుగు గింజలు అయితే చేతికిచ్చినయ్.... కానీ నాయకుల రేవులేని పాలన.... పొడిచినా కదలని అధికారులు నిర్లక్ష్యం తోటి రైతుల నోటికాడి బుక్కను దళారులు గుంజుక పోతాండ్రు. ఏప్రిల్ నెల మొదటి వారంలోనే వడ్ల సెంటర్లు ఓపెన్ కావాలె. మరి నాయకులంతా సన్న బియ్యం మోజులో పడి మూటలెత్తుతున్నరు. పేదోళ్ల బతుకులు మార్చడానికి సన్న బియ్యం పంపిణీ చేసుకుంట... దేశంలోనే ఆదర్శంగా నిలిచినం అంటూ వడ్లను కొనుడు యాది మరచిండ్రు. ఊరు ఊరు తిరిగే ఈ నాయకులు.. సన్న బియ్యం పంచుకుంట.. అదే ఊర్లో వడ్ల సెంటర్ కూడా ఓపెన్ చేసుకుంటా పోతే అయిపోవు కదా?... మరి ఈ ముచ్చట వాళ్లకు ఎవరు చెప్పాలె? మొత్తానికి ఏదేమైనా.... వీళ్లు సెంటర్లు ఓపెన్ చేసుకుంటా వచ్చేసరికి... సగానికి ఎక్కువ వడ్లు మాత్రం మిల్లులకు పోవుడు ఖాయం. చెర్ల నీళ్లు చెరువు వెనుక పడ్డాక మేము ఇది చేసినం! మేము అది చేసినం! అని చెప్పుకుంటే ఏం లాభం ఉంటది? అని ఆసాములు ఒకరికొకరు గుసగుస పెట్టుకుంటాండ్రు.

# చివరి తడిగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు

- నేటి నుండి డి -83, డి - 86 కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు విడుదల
- ఇదే చివరి తడికి నీటి సరఫరా
- వృదా చేయకుండా అవసరం మేరకు పంటలకు సాగునీరు వాడుకోవాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలు నియోజకవర్గం చివరి ఆయకట్టు వరకు చివరి తడి కింద ప్రత్యేకంగా డి -83,డి -86 ప్రధాన కాల్వల ద్వారా నేటి నుండి ఏప్రిల్ 10 నుండి నాలుగు రోజులపాటు ఎస్సారెస్పీ నీరు విడుదల చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లిలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో నిర్ణయించిన మేరకు సాగునీటి సరఫరా గడువు ముగిసినా అక్కడక్కడా వరి, మొక్కజొన్న పంటలకు కొంతమేర సాగునీరు అవసరమని గుర్తించి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సీఎంను చివరితడి నీటి సరఫరాకు ఒప్పించామని తెలిపారు. నాలుగు రోజుల పాటు రెండూ ప్రధాన కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు సరఫరా చేస్తామని, రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టులో నీరు అడుగంటిన దృష్ట్యా కేవలం తాగునీటి అవసరాలకే నీటిని వినియోగిస్తారని కావున అన్నదాతలు ఈ చివరి తడిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఏకాత్మత మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుంది

- దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 9(ది క్రైమ్ న్యూస్):** ఏకాత్మత మానవత వాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుందని, దేశంలో ఏ పార్టీకి లేని విధానం, సిద్ధాంతం బిజెపికే ఉన్నాయని, ఆ పార్టీ అనుసరించిన విధానాలు మార్గాలతోనే ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన నెంబర్ వన్ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున గంగాధర బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు. చిట్ట చివరి పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా , జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కఠోర సినిమా పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి ఎన్ డి ఏ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు... ఈ కార్యక్రమంలో



మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదల భాస్కర్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుద్దాల రవీందర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకుల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బొమ్మ కంట రాజిరెడ్డి, ఒడ్నాల రాజు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, మండల అధికార ప్రతినిధి సరువు శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, రేగుల భార్గవ్, పెద్దపెల్లి కొమురయ్య, భయం మండల అధ్యక్షులు దెయ్యాల ప్రణయ్, ఉపాధ్యక్షులు అనిల్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నరసింహారెడ్డి, కోళ్ల శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, కట్ల శ్రీను, మహేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దు

- ప్రమాదంలో గాయపడిన కాంట్రాక్ట్ కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలి
- సింగరేణి అధికారులకు సిఅండ్ఎండి ఆదేశం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 09:** విది నిర్వాహణలో గాయపడిన కాంట్రాక్ట్ కార్మికులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దని, టెక్నికల్ కారణాలతో వైద్యం నిరాకరించవద్దని వారికి రిఫరల్ తో సహా మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రింది స్థాయి అధికారులను ఆదేశించినట్లు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం రామగుండం-త్రీ ఏరియాలో ఒసిపి-వన్ వర్క్ షాప్ లో విదిర్వహణలో బాగంగా కాంట్రాక్టు కార్మికుడు ఎ.సంపత్ షావల్ వద్ద పని చేస్తుండాగా ప్రమాదం జరిగిన ఇనుప ముక్క కడుపులోకి వెళ్లి గాయలనే పాలయ్యాడు. ఈ కాంట్రాక్టు కార్మికుడికి వైద్యం అందించడంలో గోదావరి ఖని ఏరియా హాస్పిటల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కంట్రాక్టు కార్మికుడికి ఆపరేషన్ అవసరమని ఆపరేషన్ కు అవసరమైన పరికరాలు హస్పిటల్లో లేవని మెరుగైన వైద్యం కోసం వేరే హాస్పటల్ కు రిఫరల్ చేయడానికి కంపెనీ నిభంధనలు అంగీకరించును, కాంట్రాక్టరే చూసుకోవాలని వదిలేసారు. కనీసం సింగరేణి అంబలేన్స్ ఇవ్వడానికి కూడా ఏరియా హాస్పటల్ అధికారులు నిరాకరించారు. దీనితో వేరే ఎక్కడో ఉన్న కాంట్రాక్టర్ వచ్చి ప్రైవేట్ అంబులెన్స్ మాట్లాడుకుని కరీంనగర్ తీసుకెళ్లి సొంత ఖర్చులతో సర్జరీ చేయించాడు. మంగళవారం రాత్రి అంశాన్ని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బి మధు కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, ఎమ్మెల్సీ కోదండరాం ల సమక్షంలో సింగరేణి సిఅండ్ఎండి ఎన్. బలరాం దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన సిఎన్ఎండి విధి నిర్వహణలో గాయపడిన కాంట్రాక్టు కార్మికుడికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని అతనికి మెరుగైన వైద్య అందించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని అన్నారు. వెంటనే ఆర్జీ-త్రీ జి.యం నరేంద్ర సుధాకర్ రావు తో ఫోన్లో మాట్లాడారు. ఆ కాంట్రాక్ట్ కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని భవిష్యత్తులో కూడా విధి నిర్వహణలో గాయపడిన కాంట్రాక్టు కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా మెరుగైన వైద్యాన్ని అందించాలని దానికోసం రాజీ పడొద్దని ఆదేశించారు. విధి నిర్వహణలో గాయపడినప్పుడు అదికారి, పర్మినెంట్ కాంట్రాక్టు అంటూ వివక్షత చూపకుండా వైద్యం అందించాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల కొంతమంది అధికారులు కాంట్రాక్టు కార్మికులకు వైద్యం అందించడంలో టెక్నికల్ కారణాలను చూపిస్తూ బయటి హాస్పిటల్స్ కి రిఫర్ చేయకుండా కాంట్రాక్టర్లపై నెట్టేసి చేతులు దులుపుకుంటున్నారని ఇది సరైనది కాదని సింగరేణి కాంట్రాక్ కార్మికుల సంఘం సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సింగరేణికి ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్యను తన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం అధికారులతో మాట్లాడి వారిని ఆదేశించిన సి అండ్ఎం.డి ఎన్ బలరాం నాయక్ కి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బి.మధు దన్యవాదాలు తెలియజేశారు.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమత్యుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- గౌరవ అధ్యక్షులు కాడె సూర్యనారాయణ
- అధ్యక్షుడు దేవి కిషోర్, సలహాదారుడు రాజేశం



**ధర్మారం, ఏప్రిల్ 9 (ది క్రైమ్ న్యూస్ ):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134 వ జయంతి ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది మంగళవారం రోజున ధర్మారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకుల సమక్షంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు కాడే సూర్యనారాయణ. ముఖ్య సలహాదారులుగా పాలకుర్తి రాజేశం గౌడ్, జాడి రాజన్న, అధ్యక్షుడు దేవి కిషోర్. ఇన్నుకున్నట్టు తెలిపారు. ఉపాధ్యక్షులు ఎం.డి అశ్ము,రాగుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి కరేటి వేణు, కోశాధికారులు దేవి వంశీకృష్ణ, గాజుల లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి బెక్కం సంతోష్, సంయుక్త కార్యదర్శిగా కనగర్తి ప్రసాద్, కార్యదర్శిగా శనిగారపు రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా దేవి జనార్ధన్, బొల్లి స్వామి, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి రాజలింగు, జాడి రాజన్న, సుంచు మల్లేశం, వ్యవహరించి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు.ర

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి

మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళు ్ళ బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇదికంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హెూం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్ఎఫెక్ట్స్ లేని హెూం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరోకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

# ఇంకా మా అసలు సిసలు ఆట ఆడలేదు

## స్పోర్ట్స్

### పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్



ఇంకా తమ అసలు సిసలు ఆట ఆడలేదని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. ముందుగా విధ్వంసకర బ్యాటింగ్‌తో 219 పరుగుల భారీ స్కోర్ చేసిన పంజాబ్.. అనంతరం కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను 201 పరుగులకే పరిమితం చేసింది. పంజాబ్ కింగ్స్ యువ ఓపెన్ ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103) విధ్వంసకర సెంచరీతో పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన శ్రేయస్ అయ్యర్.. ఇది తమ బ్యాటింగ్ టెంప్లెట్ అని, వేదిక ఏదైనా.. పిచ్ మరేదైనా తమ అప్రోచ్‌లో తేడా ఉండదన్నాడు.'ఇది మా బ్యాటింగ్ టెంప్లెట్. గ్రౌండ్ ఏదైనా.. మా ఆట తీరు ఇలానే ఉంటుంది. మా జట్టులో పవర్ హిట్టర్స్ ఉన్నారు. ప్రియాన్ష్ ఆర్య ఆడిన తీరు చూడ ముచ్చటగా ఉంది. ఇది ఏ మాత్రం వరల్డ్ టైప్ ఆఫ్ ఇన్నింగ్స్ కాదు. గత మ్యాచ్ వైఫల్యం అనంతరం నేను అతనితో మాట్లాడాను. జోఫ్రా ఆర్చర్‌ను ఎదుర్కొన్నప్పుడు షాట్ సెలెక్షన్ విషయంలో ఇబ్బంది పడ్డాడు. ఈ రోజు తన బలాలను నమ్ముకొని చెలరేగాడు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశాడు. మా జట్టులోని ప్రతీ ఆటగాడు ఇలానే స్వేచ్ఛగా ఆడాలని కోరుకుంటున్నా. నేను చూసిన ఐపీఎల్ అత్యుత్తమ ఇన్నింగ్స్‌ల్లో ఇది ఒకటి. యుజ్వేంద్ర చాహల్‌తో బౌలింగ్ చేయించకపోవడం వ్యూహాత్మక నిర్ణయం. అప్పటికే శివమ్ దూబే, డెవాన్ కాన్వే క్రీజులో సెట్ అయ్యారు. అలాంటి సమయంలో యుజ్వేంద్ర చాహల్‌తో బౌలింగ్ చేయిస్తే.. శివమ్ దూబే ఎలా చెలరేగుతాడో మాకు బాగా తెలుసు. పేసర్లతో బౌలింగ్ చేయించడమే సరైనదని నాకు అనిపించింది. ప్రాథమికంగా దూబే రాగానే పేసర్లతో బౌలింగ్ చేయించాలని ముందే అనుకున్నాం. కానీ మేం కాస్త ఆలస్యం చేశాం. అయినా మా వ్యూహం ఫలించింది. మా ఫీల్డింగ్ గురించి మేం మాట్లాడుకుంటున్నాం. ఇంకా మేం మా అత్యుత్తమ ప్రదర్శన చేయలేదు. టోర్నీ ఆరంభంలో ఉన్నాం కాబట్టి.. ఆ భయం ఇంకా అలానే ఉంది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.



### ప్రియాంశ్ ఆర్య విధ్వంసం

ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంశ్ ఆర్య ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. నాలుగో మ్యాచ్‌లోనూ సెంచరీ బాదేసి అందరినీ ఆకట్టుకున్నాడు. మతీశా పథిరాన, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా వంటి బౌలింగ్‌లో సిక్స్‌ల వర్షం కురిపించాడు.కేవలం 39 బంతుల్లోనే తన తొలి ఐపీఎల్ సెంచరీని ప్రియాంశ్ అందుకున్నాడు. ఓవరాల్‌గా 42 బంతులు ఎదుర్కొన్న ఢిల్లీ క్రికెటర్, 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆర్య పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ రికార్డును ఆర్య సమం చేశాడు. హెడ్ కూడా ఐపీఎల్ 2024లో ఆర్సీబీపై కేవలం 39 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో క్రిస్ గేల్(30 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో యూసఫ్ పఠాన్(37), మిల్లర్(38) ఉన్నారు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు షాన్ మార్ష్(58) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో మార్ష్ రికార్డును ఆర్య బ్రేక్ చేశాడు. మరోవైపు, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఆర్య రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జై సూర్య పేరిట ఉండేది. జై సూర్య ముంబయి ఇండియన్స్ తరపున సీఎస్‌కేపై 40 బంతుల్లో సెంచరీ చేశాడు. తాజా మ్యాచ్‌తో జైసూర్యను ఆర్య అధిగమించాడు 2001 జనవరిలో ఢిల్లీలో జన్మించాడు ప్రియాన్ష్ ఆర్య. అతడి తల్లిదండ్రులు పవన్ ఆర్య, రాధా బాల ఇద్దరూ ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులగా పనిచేస్తున్నారు. నగరంలోని అశోక్ విహార్‌లో పెరిగిన ప్రియాన్ష్‌కు చిన్నతనం నుంచే క్రికెట్‌పై ఆసక్తి ఉంది. ప్రియాన్ష్‌కు అతడి తల్లిదండ్రులు సైతం మద్దతు ఇచ్చారు. దీంతో క్రికెట్‌తో పాటు అతడు చదువులోనూ రాణించాడు.



### సోషల్ మీడియాలో ఆర్సీబీకే ఎక్కువ క్రేజ్

#### ఇన్ స్టాలోనూ అత్యధిక ఫాలోవర్స్

ఐపీఎల్ లో బడా జట్లు అనగానే టక్కున గుర్తొచ్చే పేర్లు చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ నాలుగు జట్లలో టైటిల్స్ పరంగా చూస్తే.. సీఎస్కే (5), ముంబయి (5), కేకేఆర్ (3) ముందు వరుసలో ఉన్నాయి. ఒక్క టైటిల్ కూడా సాధించకపోయినా క్రేజ్ పరంగా ఈ మూడు జట్లతో సమానంగా ఉంది ఆర్సీబీ. అదీ బెంగళూరు జట్టు ఘనత. వాస్తవంగా చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆర్సీబీకే ఎక్కువ క్రేజ్ కనిపిస్తుంటుంది. ఇటీవలే ఇన్ స్టాలోనూ అత్యధిక ఫాలోవర్స్ ఉన్న జట్టుగానూ అవతరించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 17.8 మిలియన్ మంది ఫాలోవర్స్ ను సంపాదించుకుంది.అయితే తాజాగా ఆర్సీబీ మరో ఘనత కూడా సాధించింది. ఐపీఎల్ 2025లో జియో హాట్ స్టార్‌లో ఆర్సీబీ ఆడిన మ్యాచులకే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఓపెనింగ్ మ్యాచ్ ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్ మ్యాచ్ 41.7 కోట్లతో అత్యధిక వ్యూస్ అందుకున్న మ్యాచుగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో ఆర్సీబీ వర్సెస్ సీఎస్కే 37.4 కోట్లు, ఆర్సీబీ వర్సెస్ ఎంఐ 34.7 కోట్లు వ్యూస్ దక్కించుకున్నాయి. అంటే ఈ మూడు మ్యాచుల్లోనూ ఆర్సీబీనే ఉండటం విశేషం. ప్రస్తుతం ఈ సీజన్ లో ఈ నాలుగు జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరే (ఆర్సీబీ) మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ఆడిన ఐదింటిలో నాలుగింటిలో ఓడిపోయి 2 పాయింట్లతో 9వ స్థానంలో, ముంబయి ఇండియన్స్ (ఎంఐ) ఆడిన ఐదింటిలో నాలుగింటిలో ఓడిపోయి 2 పాయింట్లతో 8వ స్థానంలో, కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఆడిన ఐదింటిలో మూడింటిలో ఓడిపోయి 4 పాయింట్లతో 6వ స్థానంలో నిలిచాయి.



### మ్యాక్స్ వెల్‌కు జరిమానా..


పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ డేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది. అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరపున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు. ఓవరాల్ విధ్వంసక ప్లేయర్ గా పేరున్న తన నుంచి భారీ ఇన్నింగ్స్ ను పంజాబ్ యాజమాన్యం ఆశిస్తోంది.

### ధోని ఐపీఎల్ నుంచి రిటైర్ కానున్నాడా?

మహేంద్ర సింగ్ ధోని అన్ని పార్మట్ క్రికెట్ టోర్నీల నుంచి నిష్క్రమించాడు. ఇప్పుడిక అతనికి మిగిలింది ఐపీఎల్ మాత్రమే. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెన్నంటిగా, కుడిభుజంగా ఉంటూ వస్తున్న ఎంఎస్ ధోని ఎప్పుడు సడెన్ సర్‌ప్రైజ్ ఇస్తాడో తెలియని పరిస్థితి. రిటైర్మెంట్ ఆలోచన లేదన చెబుతున్నా ఆకస్మిక నిర్ణయాలు అతనికి కొత్త కాదు.టీమ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఒక్కొక్క క్రికెట్ ఫార్మట్ నుంచి వైదొలగిన విధానం అందర్నీ ఆశ్చర్య పరుస్తూనే సాగింది. కెప్టెన్ గా మంచి కెరీర్ కొనసాగుతుండగానే 2014 డిసెంబర్ నెలలో టెస్ట్ ఫార్మట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆ తరువాత 2020 ఆగస్టు 15న వన్డే, టీ20 ఫార్మట్‌కు గుడ్ బై చెప్పి అందరికీ షాక్ ఇచ్చాడు. వన్డే, టీ20 ఫార్మట్‌కు వీడ్కోలు పలకడం మాత్రం నిజంగా అందరికీ షాక్ ఇచ్చింది. అప్పట్నించి చెన్నై ఐపీఎల్ టీమ్ తరపున ఆడుతూనే ఉన్నాడు. ఐదేళ్లుగా మరో నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికీ తనలో ఆడే సత్తా, కీపింగ్ సామర్థ్యం ఉందని నిరూపిస్తూనే ఉన్నాడు. మూడేళ్ల క్రితం మాత్రం ఐపీఎల్ ఫ్రాంచైజీ కెప్టెన్సీ వదులుకున్నాడు. ఇప్పటికీ 43 ఏళ్ల వయస్సులో బ్యాటింగ్ పరంగా రాణించలేకున్నా కీపింగ్‌లో తనకెవరూ సాటిలేరని నిరూపిస్తున్నాడు. ఎంతకాలం ఇంకా కొనసాగుతాడంటే సీఎస్కే టీమ్ ఉన్నంత వరకూ అని చెప్పేవాళ్లున్నారు. సీఎస్కే యాజమాన్యం ధోనీని తప్పించే సాహసం చేయదనేది చాలా మంది నమ్మకం. ఐపీఎల్ టోర్నీలో అత్యంత పెద్ద వయస్సు కలిగిన ఆటగాడు ధోనీ మాత్రమే. అందుకే అందరి దృష్టి ఎప్పుడూ ధోనీపై ఉంటుంది. అందరూ ఆతని రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్న తరుణంలో స్వయంగా ధోనీ స్పందించాడు. ఇప్పట్లో తన రిటైర్మెంట్ లేదని చెప్పేశాడు. తానిక ఐపీఎల్ ఆడాలా వద్దా అనేది నిర్ణయించుకునేందుకు మరో 10 నెలల సమయం ఉందని చెప్పాడు. జూలైతో 44వ ఏట అడుగు పెట్టనున్న తాను తన శరీరం ఎలా సహకరిస్తే అలా చేస్తానన్నాడు. అయితే ఎంత కూల్‌గా ఆడతాడో అతని నిర్ణయాలు కూడా అంతే కూల్‌గా ఉంటాయి. అందుకే ఐపీఎల్ రిటైర్మెంట్ ప్రకటన ఎప్పుడు ఉంటుందనేది అందరికీ ఆసక్తిగానే మారింది.


## రిటైర్మెంట్ పై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలి

### ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ



ఆటగాళ్ల వయసు, రిటైర్మెంట్ పై ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. పెద్ద ఫాలోయింగ్, ఫ్యాన్ బేస్ ఉందని, పరుగులు చేయకున్నా జట్టులో కొనసాగడం కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. ఇటీవల కొంతమంది ప్లేయర్లు వయసు మీరినా రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా విఫలం అవుతున్నప్పటికీ, రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. జట్టుకు భారంగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐపీఎల్లో 43 ఏళ్ల వయసులో కూడా రిటైర్మెంట్ ప్రకటించకుండా ఆడుతున్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొమ్మిదో నెంబర్లో బ్యాటింగ్ కు దిగి ఇటీవల తీవ్రంగా విమర్శల పాలయ్యాడు. అలాగే గెలవడం కోసం కాకుండా, చివర్లో కొన్ని బౌండరీలు బాదీ, జట్టులో చోటు కోసం ప్రయత్నిస్తున్నాడనే చర్చ జరుగుతోంది. అలాగే రోహిత్ శర్మ వరుసగా విఫలం అవుతుండటపై కూడా విమర్శలు వస్తున్నాయి. ముంబై ఇండియన్స్ కు సరైన ఆరంభాలు రాకపోవడానికి కారణం రోహితేనని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఐపీఎల్ లాంటి టోర్నీల్లో రిటైర్మెంట్ ప్రకటన ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టమని, ఫ్రాంచైజీకి ఇబ్బంది లేనంతకాలం వాళ్లు కొనసాగవచ్చునని పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది ప్రైవేట్ ఆటని, అందులో ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టయిష్టాలే కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికి వస్తే మాత్రం ఈ తేడా వేరుగా ఉంటుందని తెలిపాడు. దేశం ముఖ్యమని, తాను అందుకే జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించి, ఐపీఎల్ లాంటి లీగ్ ల్లో ఆడుతున్నాని పేర్కొన్నాడు. జాతీయ జట్టులో కొనసాగడంపై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలని మొయిన్ అలీ సూచించాడు. ఆటకు తగినట్లుగా తమ శరీరం సహకరించనప్పుడు వైదొలగడం మేలని వ్యాఖ్యానించాడు. ఎందుకంటే వ్యక్తిగత విషయాల కంటే దేశమే ప్రధానమని, తమ కంటె మెరుగ్గా ఆడుతున్న ఆటగాళ్ల కోసం వైదొలగాలని సూచించాడు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నప్పుడు, ఫ్యాన్ బేస్ లాంటి విషయాల కంటే ఆటతీరునే ప్రమాణికంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. దేశం కోసం ఆలోచించేటప్పుడు స్వార్థ పూరితంగా కాకుండా వాస్తవిక ధోరణితో, సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నాడు. ప్రస్తుతం మొయిన్ అలీ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అటు స్పిన్నర్ గాను, ఇటు లెఫ్టాండర్ బ్యాటర్ గాను తను బరిలోకి దిగగలడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ తదితర జట్లకు తన ప్రాతినిథ్యం వహించాడు.

# విశ్వ్యేజి



## ఫేస్ క్రీములు అవసరం లేదు, ఈ నీళ్లు ఉంటే చాలు..
# మిలమిలా మెరిసిపోతారు అంతే!


చాలా మందికి మండే ఎండలో అందంగా కనిపించాలనే కోరిక ఉంటుంది. అందుకోసం చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. క్రీములు అని, పేస్ ప్యాక్ అని ఏదేదో ప్రయత్నిస్తుంటారు. కానీ అవేమి సరైన ఫలితాలు ఇవ్వక అందరూ నిరాశకు గురవుతుంటారు. అయితే ఎవరైతే అందం మీద ఎక్కువగా ఆశ ఉంటుందో, అందంగా కనిపించాలనే కోరిక ఉంటుందో వారు రోజ్ వాటర్ వినియోగిస్తే చాలా మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది. ఇంతకీ రోజ్ వాటర్ వలన ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయి? దానిని ఎలా ఉపయోగించాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. టోనర్: రోజ్ వాటర్ ఒక అద్భుతమైన టోనర్. ఇది చర్మ రంధ్రాలను శుభ్రపరచడానికి, చర్మం %జూు% స్థాయిని సమతుల్యం చేయడానికి, చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడుతుంది. "పిచ్చెక్కించే పచ్చి మామిడికాయ పచ్చడి.. రుచి నషాళానికి ఎక్కాల్సిందే, ఎలా చేసుకోవాలంటే?" మాయిశ్చరైజర్: రోజ్ వాటర్ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది పొడి చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎప్పుడూ తాజాగా, తేమగా కనిపిస్తూ ఉంటుంది. మొటిమలు మరియు మచ్చలు: రోజ్ వాటర్‌లో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. కళ్ళ కింద నల్లటి వలయాలు మరియు వాపు: రోజ్ వాటర్ కళ్ళ కింద నల్లటి వలయాలు మరియు వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. సన్ బర్న్ మరియు చర్మం చికాకు: రోజ్ వాటర్ సన్ బర్న్, చర్మం చికాకును తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు సంరక్షణ కోసం జుట్టు కండీషనర్: రోజ్ వాటర్ జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. చుండ్రు నివారణ: రోజ్ వాటర్‌లో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చుండ్రును తగ్గించడంలో సహాయపడతాయి. జుట్టు పెరుగుదల: రోజ్ వాటర్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. "కోటీశ్వరులు కూడా కక్కుర్తి పడి తినే రెసిపి ఇదే..ఎలా చేయాలంటే" ఆరోగ్య ప్రయోజనాలు: మానసిక స్థితిని మెరుగుపరచడం: రోజ్ వాటర్ మానసిక స్థితిని మెరుగుపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. తలనొప్పి ఉపశమనం: రోజ్ వాటర్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరచడం:

## ఆపిల్ తిన్నవెంటనే నీళ్లు తాగుతున్నారా..
# అయితే ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి



ఆపిల్ – రోజుకు ఒకటి తింటే వైద్యుడి అవసరం ఉండదని అందరికీ తెలిసిన మాట. పోషకాలను పుష్కలంగా కలిగి ఉండే ఈ ఫలం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పిల్‌లో ఫైబర్, విటమిన్ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే కారణంగా, శరీరానికి శక్తినిస్తాయి, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. కానీ, చాలామంది ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగడం అనుసరిస్తుంటారు. ఈ అలవాటు నిజంగా మంచిదేనా? లేక దానికి వ్యతిరేకంగా ఆరోగ్యానికి ప్రమాదకరమా? నీరు మన శరీరానికి అత్యవసరమైనది, ఇది జీవక్రియలను సక్రమంగా నిర్వహించడానికి, పోషకాలను రవాణా చేయడానికి , శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి సహాయపడుతుంది. అయితే సాధారణంగా ఫలాలను తిన్న తర్వాత శరీరంలో జీర్ణక్రియ జరగడానికి కొంత సమయం అవసరం. అయితే కొంతమంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం వల్ల కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆపిల్ తిన్న వెంటనే చల్లటి నీరు తాగితే ఏమవుతుందో తెలుసుకుందాం.. %బాశ్రీంశీ =ఝు% "శరీరంలో రక్త ప్రసరణ తగ్గితే .. మీ ఆరోగ్యం డేంజర్ జోన్‌లో పడ్డట్లే.. లక్షణాలు ఇవే!" జీర్ణక్రియపై ప్రభావం ఆపిల్ తినడం ద్వారా ఉత్పన్నమయ్యే ఆమ్లాలు జీర్ణక్రియకు సహాయపడతాయి. కానీ వెంటనే నీళ్లు తాగడం వలన ఆ ఆమ్లత తగ్గిపోతుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణమవకుండా ఇబ్బందులు తలెత్తవచ్చు. ఫలితంగా ఎసిడిటి, గ్యాస్, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఆయుర్వేద అభిప్రాయం ఆయుర్వేద ప్రకారం, ఫలాలు తినిన వెంటనే నీళ్లు తాగకూడదు. ముఖ్యంగా చల్లటి నీళ్లు అయితే, జీర్ణాగ్ని (%ఎఅస్త్రవర్‌అజవ టఅతీవ%) మందగిస్తుంది. ఇది 'అజీర్ణం'కు దారి తీస్తుంది. దాంతోపాటు శరీరంలో 'టాక్సిన్స్' పేరుకుపోయే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు కారకమవవచ్చు. ఎప్పుడు నీళ్లు తాగాలి? ఆపిల్ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల గ్యాప్ ఇవ్వడం ఉత్తమం. ఇది శరీరానికి తేలికగా జీర్ణక్రియ జరుగేందుకు సహాయపడుతుంది. ఆ తర్వాత తాగిన నీరు శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, ఆరోగ్యాన్ని మరింత బలంగా చేస్తుంది. %=వఏశీఎవఅవ ఖీశీ్‌శీబ% "బాదం తింటే మంచిదే... కానీ వీటితో కలిపి తింటేనే ప్రమాదం!" %భాశీషవతీవ దీఎ% తప్పులు చేయకండి ఆహార అలవాట్లలో చిన్నచిన్న తప్పులు కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తాయి. ఆరోగ్యానికి మేలు చేసే ఆపిల్‌ను తినటం మంచిదే కానీ, దాని తిన్న వెంటనే నీళ్లు తాగడం వంటి అలవాట్లతో దాని ప్రయోజనాలు తగ్గిపోతాయి. సబూరుగా, శాస్త్రీయంగా ఆచరించాలి. అయితే ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదం ఉందా లేదా అనేది వ్యక్తిగత జీర్ణవ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. మీకు సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉంటే, ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం మానుకోవడం మంచిది. ఒకవేళ మీకు ఎలాంటి సమస్యలు లేకపోతే, కొద్దిగా నీరు తాగడంలో ఎలాంటి అభ్యంతరం లేదు. ఏది ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. మీరు ఏదైనా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లయితే, వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# బాదం తింటే మంచిదే... కానీ వీటితో కలిపి తింటేనే ప్రమాదం!



బాదం పప్పులు... ఆరోగ్యానికి మారుపేరు! వీటిని ప్రతిరోజు గుప్పెడు తింటే చాలు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్... ఇలా పోషకాల గని ఈ బాదం. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. కానీ, ఎంత ఆరోగ్యకరమైన ఆహారమైనా, కొన్నిసార్లు సరైన పద్ధతిలో తీసుకోకపోతే అది విషంగా మారుతుంది. అలాగే, బాదం పప్పులను వాటి పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. బాదం తినేటప్పుడు కొన్ని ఆహారాలను కూడా సమయపూర్వకంగా దూరంగా పెట్టాలి. లేదంటే, మంచి అనుకున్న బాదం కూడా మన ఆరోగ్యానికి మింగుడుకాని ముద్దవుతుంది. అలాంటి ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. అధిక ప్రొటీన్ ఆహారాలు.. బాదంలో ఇప్పటికే పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది. బాదం తినే సమయంలో ఎగ్, మాంసం, పన్నీర్ వంటి అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలు ఒకేసారి తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. పెరుగుతో కలిపి తినటం.. పెరుగులోనూ బాదంలోనూ రెండు విభిన్న రకాల ప్రొబయాటిక్స్, పోషకాలు ఉంటాయి. వీటిని కలిపి తింటే కొంతమందికి అలర్జీ, జీర్ణ సమస్యలు, అసిడిటీ రావచ్చు. పైగా, ఇది శరీర ఉష్ణోగ్రతను అసమతుల్యం చేస్తుంది. ఉప్పు గల ఫుడ్స్.. బాదం తినేటప్పుడు ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను – చిప్స్, పాకెటెడ్ ఫుడ్స్, పాప్కార్న్ – తినకూడదు. బాదం లో కూడా కొంతమేర సోడియం ఉండే అవకాశం ఉంది, ముఖ్యంగా రోస్టెడ్, సాల్టెడ్ బాదం అయితే. ఇది బీపీ సమస్యలు కలిగించవచ్చు. ఖాళీ కడుపున బాదం తినడం.. ఖాళీ కడుపున బాదం తినటం వల్ల కొంతమందికి గ్యాస్ట్రిక్, అసిడిటీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. బాదం కొవ్వు పదార్థాల వల్ల కడుపులో గోరువెచ్చదనం పెరగవచ్చు. కావున కొంచెం తినిపిన తర్వాత తీసుకోవడం మంచిది. ఆమ్లత కలిగించే ఆహారాలు.. టమోటా, సిట్రస్ ఫలాలు (నిమ్మ, కిన్మం), పెరుగు వంటి ఆహారాలు బాదం తిన్న తర్వాత తీసుకుంటే అసిడిటీ పెరగొచ్చు. ఇది శరీరంలో జీర్ణ క్రియలపై ప్రభావం చూపుతుంది. చాక్లెట్ లేదా కాఫీ... బాదం తిన్న తర్వాత మళ్లీ చాక్లెట్ లేదా అధిక కాఫీ తీసుకుంటే, ఇది నిద్రలేమి, గుండె వేగం పెరగడం వంటి సమస్యలు లిగించవచ్చు. ఇవి రెండు కూడ ఉత్సాహ వర్ధకాలు కావడం వల్ల శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది. బాదం పప్పులు ఎప్పుడు తినాలి. బాదం పప్పులను తినడానికి సరైన మార్గం ఏమిటంటే, వాటిని నానబెట్టి తినడం. రాత్రిపూట బాదం పప్పులనుని సరైన రీతిలో తీసుకోవడం చాలా ముఖ్యం. నీటిలో నానబెట్టి, ఉదయం వాటి తొక్క తీసి తినడం చాలా మంచిది. నానబెట్టిన బాదం పప్పులు జీర్ణం అవుతాయి.కొన్ని ఆహారాలతో బాదం పప్పులను కలిపి తినడం వల్ల పోషకాల శోషణ తగ్గుతుంది . బాదం పప్పులను ఉదయం ఆరోగ్యకరమైన చిరుతిండిగా తీసుకోవడం ఉత్తమం. ఉదయం ఖాళీ కడుపుతో లేదా భోజనం మధ్యలో స్నాక్ గా తినవచ్చు. బాదం నిజంగా ఒక సూపర్ ఫుడ్. కానీ దాన్ని ఏ విధంగా, ఎప్పుడూ, ఎటువంటి ఆహారాలతో పాటు తీసుకుంటున్నామనేది కూడా అత్యంత కీలకం. మీరు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే, సరైన సమయానికి, సరైన పద్ధతిలో బాదం తీసుకోండి. పై చెప్పిన ఆహారాలను ఒకేసారి మిక్స్ చేయడం వల్ల ఆరోగ్యాన్ని నష్టపోవచ్చు. చిన్న అలవాట్లు, పెద్ద సమస్యల్ని దూరం చేస్తాయి. మీకు నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే, వీటిని తినే ముందు మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# మార్కెట్


## ద్రవ్యోల్బణం నుంచి ఊరట దక్కేనా..?
## ఆర్‌బీఐ గవర్నర్ ఏం చెప్పారంటే..?



ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను బుధవారం రిజర్వ్ బ్యాంక్ 4.2 శాతం నుంచి 4శాతానికి తగ్గించింది. మెరుగైన వ్యవసాయ ఉత్పత్తి, ముడి చమురు ధరల తగ్గుదలను దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ బ్యాంక్ ఈ చర్యలు తీసుకున్నది. వినియోగదారుల ధరల సూచిక (%జూ×%) ఆధారిత ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 2025 జనవరి-ఫిబ్రవరి కాలంలో 1.6 శాతం పాయింట్లు తగ్గి.. 2024 డిసెంబర్‌లో 5.2 శాతం నుంచి 2025 ఫిబ్రవరిలో 3.6 శాతానికి తగ్గింది. ఫిబ్రవరిలో ఆహార ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ట స్థాయి 3.8 శాతానికి తగ్గింది. 2025-25 ఆర్థిక సంవత్సరం మొదటి ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ.. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఆహార ద్రవ్యోల్బణం రేటు నిర్ణయాత్మకంగా సానుకూలంగానే ఉందని తెలిపారు. మెరుగైన వాతావరణం కారణంగా కూరగాయల ధరలు గణనీయంగా మెరుగుపడ్డాయని.. ద్రవ్యోల్బణం విషయంలో ఆహార ద్రవ్యోల్బణంలో ఊహించిన దానికంటే వేగంగా తగ్గుదల ఉపశమనం ఇచ్చినప్పటికీ.. ప్రపంచ అనిశ్చిత నేపథ్యంలో జాగ్రత్తగా ఉన్నట్లు పేర్కొన్నారు. రబీ పంటలకు సంబంధించిన అనిశ్చిత గణనీయంగా తగ్గిందని, రెండవ ముందస్తు అంచనాలు గోధుమ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉంటుందని, ప్రధాన పప్పుధాన్యాల ఉత్పత్తి సైతం గత సంవత్సరం కంటే ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కారణంగా ఆహార ద్రవ్యోల్బణం శాశ్వతంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు గవర్నర్ చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని తగ్గడంలో ముడి చమురు ధరల తగ్గుముఖం పట్టడం సైతం కీలకమైందని ద్రవ్య విధాన కమిటీ తన 2025-26 తీర్మానంలో పేర్కొంది. మరోవైపు, ప్రపంచ మార్కెట్లో అనిశ్చితులు కొనసాగుతాయని, ప్రతికూల వాతావరణ సంబంధిత సరఫరా అంతరాయాలు తిరిగి తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. దాంతో ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంటుందని.. సాధారణ రుతుపవనాలు సమయంలో సాధారణ వర్షాపాతం ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 4 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ద్రవ్యోల్బణం మొదటి త్రైమాసికంలో 3.6 శాతం, రెండవ త్రైమాసికంలో 3.9 శాతం, మూడవ త్రైమాసికంలో 3.8 శాతం, నాల్గవ త్రైమాసికంలో 4.4 శాతంగా ఉంటుంది. ప్రభుత్వం వచ్చే వారం రిటైల్ ద్రవ్యోల్బణ డేటాను విడుదల చేయనున్నది.

## అతి త్వరలో ఫార్మా ఉత్పత్తులపై సుంకాలు..
# మరో బాంబు పేల్చిన ట్రంప్





అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. భారత్ సహా పలు దేశాలపై టారిఫ్‌లు ప్రకటించారు. తాజాగా మరో బాంబు పేల్చారు అధ్యక్షుడు. త్వరలోనే ఔషధ ఉత్పత్తులపై సుంకాల మోత మోగించనున్నట్లు ప్రకటించారు. అమెరికాకు దిగుమతయ్యే ఔషధ ఉత్పత్తులపై భారీ ఎత్తున టారిఫ్‌లు విధించనున్నట్లు తెలిపారు. మంగళవారం రాత్రి నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెషనల్ కమిటీ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. అమెరికాలో ఫార్మా ఉత్పత్తులు తయారు కావడం లేదన్నారు. అందుకే ఇతర దేశాల నుంచి వచ్చే ఔషధ ఉత్పత్తులపై సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో చైనా సహా వివిధ దేశాల్లోని ఫార్మా కంపెనీలన్నీ అమెరికాకు తరలివస్తాయని, ఇక్కడ తమ ప్లాంట్లను తెరుస్తాయని వ్యాఖ్యానించారు. కాగా, ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, వీటిలో ఔషధ ఉత్పత్తులకు తాత్కాలికంగా మినహాయింపు లభించింది. ఇప్పుడు వాటిపై కూడా త్వరలోనే సుంకాలు విధించనున్నట్లు అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు పెద్ద ఎదురుదెబ్బే అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే.. భారత ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులకు అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా ఉంది. అమెరికా ప్రజలకు సరసమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందడంలో భారతీయ ఫార్మా కంపెనీలది కీలకపాత్ర. భారత్ అమెరికాకు చేసే ఔషధ ఎగుమతులు ఎక్కువగా జనరిక్ మందులే ఉన్నాయని నిపుణులు పేర్కొన్నారు. అమెరికాకు భారత్ నుంచి 9 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అవుతున్నాయి. భారత్ చేసుకుంటున్న దిగుమతులతో పోల్చితే ఇది 10 రెట్లు అధికం. అమెరికాలో లభించే జనరిక్ ఔషధాల్లో దాదాపు 70 శాతం దిగుమతి అయినవే. ఇందులో సుమారు 50 శాతం భారత్ నుంచి వచ్చినవే. సిప్లా, లుపిన్, సన్ ఫార్మా వంటి సంస్థలతో పోల్చితే జనరిక్ ఔషధాలను భారీగా ఉత్పత్తి చేస్తున్న జైడస్, అరబిందో, డాక్టర్ రెడ్డీస్ తదితర కంపెనీలపైనే అమెరికా టారిఫ్ పెంపు ప్రభావం ఎక్కువగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో ఫార్మా కంపెనీలు.. అమెరికా మార్కెట్ నుంచి ఐరోపా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపునకు వెళ్లడమే ఉత్తమమని ఔషధ రంగ నిపుణులు భావిస్తున్నారు.

## ట్రంప్ టారిఫ్ వార్..! భారీ నష్టాల్లో మొదలైన భారత స్టాక్ మార్కెట్లు..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై 104శాతం సుంకాలను విధించనున్నట్లు ప్రకటించారు. అమెరికా సుంకాలపై చైనా వెనక్కి తగ్గకపోవడంతో తాజాగా కొత్త సుంకాలను ప్రకటించారు. ఈ క్రమంలో వాణిజ్య యుద్ధం భయాల నేపథ్యంలో మార్కెట్లు ఒక్కసారిగా నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో మొదలయ్యాయి. మొన్నటి రికార్డు స్థాయి నష్టాల నుంచి మంగళవారం కోలుకున్న మార్కెట్లకు చైనాపై విధించిన సుంకాలతో మార్కెట్ మరోసారి ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. మరో వైపు ఇవాళ ఆర్‌బీఐ ఎంపీసీ నిర్ణయాలను ప్రకటించనున్నది. బుధవారం మార్కెట్లు కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,673.06 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 554.02 పాయింట్లు పతనమైంది. ప్రస్తుతం స్వల్పంగా కొలుకొని.. 184.62 పాయింట్లు నష్టంతో 74042.45 వద్ద ట్రేడవుతున్నది. నిఫ్టీ సైతం స్వల్పంగా కోలుకొని 72.7 పాయింట్ల నష్టంతో 22,463.15 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. ట్రేడింగ్‌లో దాదాపు 364 షేర్లు లాభపడగా.. 422 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో హెచ్‌యూఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, మారుతి సుజుకి, టాటా మోటార్స్ ప్రధాన లాభపడగా.. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, సిప్లా, ఓఎన్‌జీసీ నష్టపోయాయి.

# దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచాలి

## ప్రతీకార సుంకాలను అవకాశంగా తీసుకోవాలి

## దేశీయంగా వాడకం పెంచేలా చర్యలు చేపట్టాలి



ఏలూరు : మన దేశ ఆక్వా ఎగుమతులపై అమెరికా 26 శాతం సుంకం విధించడంతో రొయ్యల సాగు రైతులు బేజారవుతున్న వేళ,చంద్రబాబు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రొయ్యలను దేశంలోని మార్కెట్లకు ఎగుమతి చేసి, నష్టాలను పూడ్చుకునేలా ఆక్వా రైతులకు తోడ్పాటు ఇవ్వాలి. దీంతో మాంసం ప్రియులకు రొయ్యలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ సంక్షోభాన్ని వ్యాపార అవసరంగా మార్చుకోగలిగితే మంచిది. ట్రంప్ టారిఫ్‌లతో మన ఆక్వా రంగం కుదేలవుతున్న వేళ దేశీయంగా మార్కెట్‌ను పెంచితే మంచిది. దేశంలో 60శాతం మంది మాంసం ప్రియులకు రొయ్యలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా ధర కల్పించి రైతులకు ఊరట కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సవాలక్ష సమస్యతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన 26 శాతం సుంకం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆక్వా రైతులు సమావేశాలు ఏర్పాటు-చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. అయితేఇం÷-దుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వంద కౌంట్‌ను రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతి వ్యాపారులకు చంద్రబాబు సూచించారు. అయితే, ఈ ధర తమకు గిట్టుబాటు- కాదని రైతులు అంటున్నారు. మిర్చి రైతుల పరిస్థితి మాదిరిగానే తమ పరిస్థితీ మారనుందని, భవిష్యత్తులో ఈ ధర పెరగకపోగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యలను సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది. 30 కౌంట్‌కు రూ.610 చొప్పున అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడింది. అదే సమయంలో 100 కౌంట్ ధర రూ.260 నుంచి రూ.270 వరకూ పలికింది. దీంతో, వేసవిలో కూడా లాభాల పంట పండిస్తుందనే ఆశతో మార్చిలో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. అయితే, అమెరికా ప్రతీకార సుంకం ప్రభావం ఆక్వా రంగంపై తీవ్రంగా పడింది. రొయ్యల ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. 100 కౌంట్ రూ.200కు పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధరపై రైతులు పెదవి విరుస్తున్నారు. కౌంట్ ఒక్కంటికీ రూ.20 నష్టం ప్రస్తుతం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద రైతుల వద్ద రూ.10 వ్యత్యాసంలో ఆ ధరకు కొనుగోలు చేస్తున్నారు, చిన్న రైతులను దళారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు రూ.20 నుంచి రూ.30 వరకూ కోత విధిస్తున్నారు. చెరువు నుంచి పట్టిన తర్వాత నిల్వ చేసుకునే అవకాశాలు లేకపోవడంతో తెగనమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వైఖరిలో మార్పులేకపోతే భవిష్యత్తులో ధర మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 50 కౌంట్ రూ.320కు మించడంలేదు. 80 కౌంట్ రూ.240 మాత్రమే ఉంది. అత్యధిక మంది రైతుల వద్ద 100 కౌంట్ పంట ఉంది. ఎకరా విస్తీర్ణంలో రొయ్యల సాగుకు రూ.90 వేల నుంచి రూ.1.25 లక్షలకు వరకూ పెట్టుబడి అవుతోంది. ఎకరాకు 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుంది. పంట బాగా ఉంటే ఒక్కోసారి 5 టన్నుల వరకూ కూడా వచ్చే అవకాశం ఉంది. .ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ధరకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకూ నష్టం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1.10 లక్షలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 80 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది.

# జగన్ బాటలో.. నోరు పారేసుకున్న కారుమూరు

## అడ్డంగా నరికేస్తామంటూ హెచ్చరికలు

## మాజీమంత్రి తీరుపై మండిపడ్డ టిడిపి నేతలు

ఏలూరు : వైకాపా అధినేత జగన్ పోలీసుల బట్టలూడదీస్తానిన హెచ్చరిస్తే..గతంలో ఆయన మంత్రివర్గంలో మంత్రి అయిన ఓ మంత్రి మరో అడుగు ముందుకు వేశారు. అవతలి వారిని, ఇవతలి వారిని లాక్కచ్చి కొడతానంటూ మాజీమంత్రికారుమూరి నాగేశ్వర రావు హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇలా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీ ఇంటికి ఎంత దూరమో.. మా ఇంటికి కూడా అంతే దూరం' అంటూ బెదిరింపు దోరణిలో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చాక గుంటూరుకు ఇటు వైపువాళ్లను లాక్కొచ్చి కొడతామని.. అటు వైపువాళ్లను నరికి పారేస్తాంటూ కారుమూరి పరుస పదజాలంతో మాట్లాడారు. ఏలూరులో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కారుమూరి ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన ప్రభుత్వమే వస్తుందని.. 'గుంటూరు అవతలవారిని నరికేస్తాం... ఇవతలవారిని ఇంటి నుంచి లాక్కొచ్చి కొడతాం' అని వ్యాఖ్యలు చేశారు. నేను పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లాను. కూటమి ప్రభుత్వం ఏం చేసినా కూడా దాన్ని దాటి ప్రజలు మనకు ఓటేస్తారని చెప్పాను. తెలుగుదేశం నాయకులు సైతం మాపై కక్ష పెట్టుకోవద్దు అని అంటున్నారు. అది మాత్రం జరగదు. గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతారు. గుంటూరు అవతలి నుంచి నరికిపారేస్తారు. మనింటికి వాళ్ల ఇల్లు ఎంత దూరమో వాళ్లింటికి మనిల్లు అంతే దూరం' అంటూ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కారుమూరి చేసిన వ్యాఖ్యల వీడియోను టీడీపీ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. జగన్ అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పినా, వైసీపీ నేతల్లో అధికార మదం ఇంకా దిగలేదని.. వారి నేర ప్రవృతికి ఇదే నిదర్శనమని అన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో రైతుల్ని ఎర్రిపప్పలు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన కారుమూరి ఎర్రిపప్ప అంటే బుజ్జికన్నా అని అర్థంగా చెప్పారు. దాంతో అందరూ ఆయనను ఎర్రిపప్పా అని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. కాగా కారుమూరి నాగేశ్వరరావు చేసిన హెచ్చరికలపై టీడీపీ నేతలు మండి పడుతున్నారు. బహిరంగంగా చంపుతామని హెచ్చరిస్తున్న ఆయనపై కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ నేతలను రెచ్చగొట్టి.. హింస జరిగేలా చేసి..రాష్ట్రంలో పరిస్థితులు దిగజార్చేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

## మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స

## కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు

## మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫొటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

# జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా

## పోలీసులును బట్టలూడదీసి కొడతానంటారా

## జగన్ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు

## మండిపడ్డ హోంమంత్రి వంగలపూడి అనిత

విశాఖపట్టణం : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.. అయితే మంగళవారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు.. ఇక, జగన్ పర్యటన కోసం 1100 మంది పోలీసులను పెట్టాం.. జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్ ఏరియా.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు. 12.42 కిలో మీటర్ల రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయ్యింది.. కొద్ది నిమిషాల్లో చాపర్ బయలుదేరిపోయింది.. ఇదంతా ముందస్తు ప్రణాళిక మేరకే సగింది. ఇలా కూడా ఆలోచన చేస్తారా? అనిపించిందని వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చింది.. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన జనాలు మర్చిపోలేదు.. ముసుగులేసుకుని కస్టోడియల్ టార్చర్ ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారా? ఇలాంటి సంస్కృతి మాది కాదు.. ఇప్పటి సీఎం, డిప్యూటీ- సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, హోంమంత్రిపై అనేక కేసులు ఉన్నాయి.. ఖాకీ చొక్క ఊడదీస్తానని మాజీ సీఎం అనొచ్చా.. అని ప్రశ్నించారు.. వైసీపీ హయాంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు 2800 పై చిలుకు హత్యలు జరిగాయి.. ఇలా ప్రవర్తిస్తేనే 151 నుంచి 11 కి దిగిపోయావు.. నువ్వు మారకపోతే అవి కూడా రావని అనిత ఎద్దేవా చేశారు.. వైసీపీ వాళ్ల తీరు మారకపోతే చట్టం తనిపని తను చేసుకుపోతుందన్నారు. ఇక, జగన్ ని వదిలి చాపర్ వెళ్లిపోవడంపైనా సమగ్ర దర్యాప్తు చేస్తాం అన్నారు.. పెందుర్తి ట్రాఫిక్ అంశంపైనా పోలీసులు తప్పులేదు.. అవన్నీ అవాస్తవాలు అని హోం మంత్రి వంగలపూడి అనిత కొట్టిపారేశారు.. మొత్తానికి జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు. మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించి నందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు. పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత వెల్లడించారు.

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

## నకిలీ బ్రాండ్లతో సొంత వ్యాపారానికి తెర

## గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం

## ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రికొల్లు రవీంద్ర

తిరుపతి : గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్చిన్నం చేసి న్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడించారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు- చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు- పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగు తోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు-లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

# కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

## 1330 రైతులకు 2.3 కోట్ల రూపాయలు జమ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ పథకం అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి రేట్లు-, కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన, కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ధి పొందితే.. తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకు తాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు- సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# సముద్ర అలలకు దెబ్బతిన్న బోటు

శ్రీకాకుళం : గత మూడు రోజులు నుండి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీణ ప్రభావం వలన సముద్రంలో అలలు తాకిడికి శ్రీకాకుళం జిల్లా లక్కివలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన శ్రీరంగం వీరాస్వామికి చెందిన ఇంజిన్ బోటు- పూర్తిగా ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న మత్స్యక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. అల్పపీడనం ప్రభావం వలన బోటు-ను లంగరు వేశారు. అలలు తాకిడి ఎక్కువ అయి బోటు- పూర్తిగా ధ్వంసం అయ్యిందని మత్స్యకారులు తెలిపారు.

# పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలి

## డాక్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా

విశాఖపట్టణం : విశాఖపట్నం పోర్టు హాస్పటల్ ప్రైవేటీకర ణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం యునైటెడ్ ఫోర్త్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పోర్టు చైర్మన్ ఆఫీస్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు ప్రైవేటీకరణ ఆపాలని, రీటెండర్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు యాజమాన్యం సొంత నిధులతోనే హాస్పటల్ ను అభివృద్ధి చేయాలన్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అవసరమైన నిపుణులైన డాక్టర్లు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అధునాతన వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. పోర్టు స్టేడియంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ లో బాలుడు చనిపోయిన సంఘటన, యాజమాన్యం నిర్లక్షయంగా వ్యవహరించడమేనని ఆరోపించారు. కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులపై అజమాయిషీ ని ప్రైవేట్ వారికి అప్పగిస్తే, ఇదేవిధంగా నిర్లక్షయంగా వ్యవహరిస్తారని ఆయన గుర్తు చేశారు.కనుక పోర్ట్ ఆస్తులను ప్రైవేటు- వారికి ఇవ్వరాదన్నారు. రీటెండర్ పక్రియ వెనక్కి తీసుకోని ఎడల ఈనెల 21న మరోసారి పోర్ట్ ఎటిబి వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ, కార్యదర్శి బి.జగన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. రామలింగేశ్వరరావు, విడి ఎల్ బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె.సత్యనారాయణ బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

# హాజరు కానున్న సిఎం చంద్రబాబు

## 70వేల లడ్డూలను సిద్ధం చేసిన టిటిడి

తిరుమల : కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణాన్ని నిర్వహించనున్నారు. సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హజారై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రామచంద్రుడి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో బుధవారం శ్రీవారి సేవకుల సాయంతో తిరుమల లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు. వీటిని ఒంటిమిట్ట తరలిస్తున్నారు. ఇకపోతే ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మంచినీరు తదితర ఏర్పాట్లు చేశారు.



# లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్


అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంటట్రంల్గ÷న్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు- సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.



# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్

గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-ట్టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.






# అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు' అని చెప్పారు. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన -ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు-కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'గాడ్ బ్లస్ యూ' అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.




# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో

## 22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

# అవును..నేను ఒంటరినే: తమన్నా

అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. ఏప్రిల్ 17న ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com